RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 33 పేజీలు - 08 బుధవారం 31 డిసెంబర్ 2025

## సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌గా రమేశ్ బాధ్యతలు స్వీకరణ



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 30:** సైబరాబాద్ పోలీస్ కమిషనర్ గా 2005 బ్యాచ్ కు చెందిన డాక్టర్ ఎం. రమేశ్, మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో ప్రొవిజనింగ్ అండ్ లాజిస్టిక్స్, పోలీస్ ట్రాన్స్ పోర్ట్ ఆర్గనైజేషన్ ఐజీ గా పని చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శాంతి భద్రతలను కాపాడడం, పారదర్శకత, ప్రజా పోలిసింగ్, ప్రజలందరికీ నిష్పక్షపాతంగా సేవలు అందించదానికి అధిక ప్రాధాన్యాన్ని ఇస్తామన్నారు. రానున్న నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 'జీరో ఇన్సిడెంట్ డే' గా జరుపుకోవాలన్నారు.

## ప్రణాళికాబద్ధంగా నగరాభివృద్ధి

- చెత్త, కాలుష్య నివారణ అతిపెద్ద టాస్క్
- చెత్త ఏరివేతకు వారినికి మూడ్రోజులు స్పెషల్ డ్రైవ్
- ప్లాస్టిక రహిత నగరంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు
- నాలాలు, చెరువుల ఆక్రమణలు కాకుండా చూడాలి
- జనవరి నుంచి నాలాల పూడికతీత పనులు
- గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్‌కు మారాలి
- జోనల్ కమిషనర్లకు సిఎం రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 30:** ఓఆర్ఆర్ లోపల ప్రాంతాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలని జీహెచ్ఎంసీ కొత్త జోనల్ కమిషనర్లకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. కొత్త జోనల్ కమిషనర్లతో సమావేశమైన సీఎం.. వచ్చే ఐదేళ్లకు యాక్షన్ ప్లాన్ రూపొం దించుకుని పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.మంగళవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్,

మిగతా2లో...




## గ్రూప్-2 అభ్యర్థులకు బిగ్ రిలీఫ్

- రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను కొట్టేసిన ఏపీ హైకోర్టు

**తొలి అక్షరం/అమరావతి,డిసెంబర్ 30:** ఆంధ్రప్రదేశ్ గ్రూప్-2 అభ్యర్థులకు బిగ్ రిలీఫ్ దక్కింది. గ్రూప్-2 రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. కాగా, 2023లో విడుదలైన గ్రూప్-2

మిగతా2లో...

## బంగ్లా చొరబాట్లను ప్రోత్సహిస్తున్న మమత

కంచె వేయకుండా మోకాలడ్డిన బెంగాల్ సిఎం

ఘాటు విమర్శలు చేసిన కేంద్రహోంమంత్రి అమిత్ షా




**తొలి అక్షరం/కోల్‌కతా,డిసెంబర్ 30:** భారత్ బంగ్లా సరిహద్దుల్లో కంచె నిర్మాణానికి మమతా సర్కార్ అడ్డం పడుతోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. పశ్చిమ బెంగాల్‌లో భాజపా నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న కేంద్రమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. మమతా బెనర్జీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ఎన్నికల

మిగతా2లో...




## బెంగాల్లో భూమి ఇవ్వడం వల్లనే ప్రాజెక్టులు వచ్చాయి

- అమిత్ షా వ్యాఖ్యలపై మండిపడ్డ మమతా బెనర్జీ

## కెసిఆర్ అసెంబ్లీ చర్చకు వస్తారా?

- పాలమూరు-రంగారెడ్డిపై మాట్లాడుతారా..?
- రాజకీయ వర్గాల్లో సర్వత్రా ఇదే చర్చ
- 2న తిరిగి ప్రారంభం కానున్న అసెంబ్లీ



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 30:** కెసిఆర్ తొలిరోజు అసెంబ్లీకి వచ్చారు. మళ్లీ వస్తారా అని అందరి అభిప్రాయంగా ఉంది. అసెంబ్లీలో ఆయన మాట్లాడితే చూడాలని కూడా చాలాంది అభిప్రాయంగా ఉంది. కెసిఆర్ మీడియా ముందుకన్నా, అసెంబ్లీలో తన వాణి వినిపించి ఆరోపణలకు సమాధానం చెప్పాలని కోరుకుంటున్నారు. 2న తిరిగి అసెంబ్లీ సమావేశం

మిగతా2లో...




## తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందడి

అర్ధరాత్రి నుంచే ప్రత్యేక దర్శనాలు

భారీగా తరలివచ్చిన ప్రముఖులు

సిఎం రేవంత్ రెడ్డి, కేంద్ర, రాష్ట్ర మంత్రుల దర్శనం

## యూరియా సరఫరా కొనసాగుతోంది

- రైతులు ఆందోళన చెందవద్దు
- 47.68 లక్షల సంచుల యూరియా నిల్వలు
- కలెక్టర్ల పర్యవేక్షణలో యూరియా సరఫరా



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 30:** జిల్లా కలెక్టర్లతో జరిగిన వీడియోకాన్ఫరెన్స్ లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఇచ్చిన ఆదేశాలనుసారం అన్ని జిల్లాలలో ఆయా కలెక్టర్ల పర్యవేక్షణలో యూరియా సరఫరా చేపట్టారు. అదేవిధంగా మంత్రి సూచన మేరకు జెడి,ఎడిఎలను జిల్లా ప్రత్యేక అధికారిగా నియమించిన వ్యవసాయశాఖ డైరెక్టర్, వారు వారికి కేటాయించిన జిల్లాలలో పర్యటించి ప్రత్యక్షంగా యూరియా సరఫరాలను పర్యవేక్షించనున్నారు. రబీ సీజన్‌కు గాను కేంద్ర ప్రభుత్వం

మిగతా2లో...

## తెలంగాణ అసెంబ్లీ బిఆర్ఎస్ లీడర్ల నియామకం

డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్‌గా హరీశ్‌రావు, సబితా, తలసాని

బీఆర్ఎస్ ఉప నేతలుగా ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి

ప్రకటన విడుదల చేసిన అగ్రనేత కెసిఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 30:** తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ అధికార నాయకత్వంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. గులాబీ పార్టీ అధ్యక్షుడు, అసెంబ్లీలో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్య నాయకులను డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్, ఉప నేతలు, విప్‌లుగా ప్రకటించారు. డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్‌గా హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లను ప్రకటించారు. వీరు అసెంబ్లీలో పార్టీ ప్రతినిధుల సహకారం, సభలో పార్టీ విధానాలను సమర్థవంతంగా అమలు చేయడంలో కీలక పాత్ర పోషించనున్నారు. ఈ మేరకు కేసీఆర్ ఓ ప్రకటన విడుదల చేశారు.అసెంబ్లీలో బీఆర్ఎస్ ఉప నేతలుగా ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి వ్యవహరించనున్నారు. శాసనమండలిలో పార్టీ కార్యకలాపాలను సమన్వయం చేయడం, సభ్యులను సభలో సక్రమంగా వ్యవహరించేలా చూసుకోవడం వీరి బాధ్యతగా

మిగతా2లో...

## తెలంగాణలో అదుపులో శాంతిభద్రతలు

క్రైమ్ రేటును బాగా తగ్గించగలిగాం

పంచాయితీ ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాం

ఫ్యూచర్ సిటీలో సమర్థంగా గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ

మిస్ వరల్డ్ ఈవెంట్ కూడా సజావుగా నిర్వహించగలిగాం


మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నాం

2025 వార్షిక నివేదిక విడుదల చేసిన డిజిపి శివధర్ రెడ్డి




**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 30:** తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఇయర్ ఎండింగ్ నేపథ్యంలో ఇవాళ (మంగళవారం) ప్రెస్ మీట్ నిర్వహించారు. 2025 ఏడాదికిగానూ పోలీసుల పనితీరుపై నివేదికను వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపులో ఉన్నాయని చెప్పారు. పోలీసులు ఎంతో సేవాభా వంతో పని చేస్తున్నారని, ప్రాణాలకు తెగించి శాంతి భద్రతలను రక్షిస్తున్నారని అన్నారు. 2025లో తెలంగాణలో 782 హత్యలు జరిగాయని, క్రైమ్ రేట్ 2.33 శాతం తగ్గిందని డీజీపీ తెలిపారు. ఈ ఏడాది 509 మంది మావోయిస్టులు లొంగిపోయారని వెల్లడించారు.

మిగతా2లో...




## జలదోపిడీ జరుగుతున్న చలనం రాదా..?

బనకచర్లపై ఫైల్లు కదులుతుంటే ఏం చేస్తున్నారు

బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 30:** ఉద్యమ ద్రోహి, జలదోపిడి ద్రోహి అంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపైమాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. అసలు తెలంగాణకు ద్రోహి రేవంత్‌రెడ్డినే అని వ్యాఖ్యలు చేశారు.

మిగతా2లో...

# తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందడి

**తొలి అక్షరం/తిరుమల,డిసెంబర్ 30:** తెలుగు రాష్ట్రాల్లో ముక్కోటి ఏకాదశి సందడి నెలకొంది. పలు దేవాలయాల్లో ఉత్తరద్వారాలు తెరుచుకోవడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. గోవింద నామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అర్ధరాత్రి 12:05 గంటలకు వైకుంఠ ద్వారాలు తెరుచుకున్నాయి. ఇప్పటికే శ్రీవారి కొండకు తరలివచ్చిన భక్తులు ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలకు ప్రముఖుల తాకిడి ఎక్కువగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ, సినీ ప్రముఖులు ఉత్తర ద్వారం గుండా ఆ గోవిందుడిని దర్శించుకున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్నారు. అలాగే కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు శ్రీవారిని దర్శించుకున్నారు. అనేక మంది రాజకీయ, సినీ ప్రముఖులు తెల్లవారుజామునే ఉత్తర ద్వారం గుండా శ్రీనివాసుడి దర్శనం చేసుకున్నారు. ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురాం కృష్ణంరాజు, మంత్రులు నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, అనగాని సత్య ప్రసాద్, కొల్లు రవీంద్ర, సవిత, తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మెగాస్టార్ చిరంజీవి సతీమణి సురేఖ, బాలకృష్ణ సతీమణి వసుంధర, నటులు రాజేంద్ర ప్రసాద్, నారా రోహిత్, శివాజీ, హీరోయిన్ శ్రీలీల, నటి హేమ, నిర్మాతలు డి.వి.వి దానయ్య, బండ్ల గణేలిష్, ఇండియన్ క్రికెటర్ తిలక్ వర్మ, సూర్య కుమార్ యాదవ్, చాముండేశ్వరి నాథ్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్, కళ్యాణి, దువ్వాడ శ్రీనివాస్, మాధురి, మాజీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రోజా, ఎంపీలు మిథున్ రెడ్డి, డీకే అరుణ, ఎమ్మెల్యేలు రాజాసింగ్, మల్లారెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోష్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.



# ప్రణాళికాబద్ధంగా నగరాభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

అర్బన్ డెవలమెంట్ విభాగం అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్‌రంజన్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమీక్షలో కొత్త జోనల్ కమిషనర్లకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశర చేశారు. క్యూర్ పరిధిలో సిటీని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 వార్డులుగా చేశాం. కోర్ అర్బన్ రీజియన్‌ను ప్రక్షాళన చేయాలని నిర్ణయించాం. జోనల్ కమిషనర్లు ప్రతిరోజు ఫీల్డ్‌లో ఉండాల్సిందే. జోన్ల వారీగా సమస్యలు పరిష్కరించే బాధ్యత కమిషనర్లదే అని స్పష్టం చేశారు. నగరంలో అత్యంత సంక్లిష్టమైన సమస్య చెత్త నిర్వహణ. నెలకు 3 రోజులు పారిశుద్ధ్య పనుల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి. నగరగంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించేలా చర్యలు చేపట్టాలి. క్యూర్ పరిధిలో డీజిల్ బస్సులు, ఆటోల స్థానంలో విద్యుత్ వాహనాలు తీసుకురావాలి. చెరువులు, నాలాలను ఆక్రమణల నుంచి కాపాడుకోవాలి. గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్ గవర్నరెన్స్‌కు మారాలి. జనవరి నుంచి నాలాల పూడికతీత పనులు చేపట్టాలి. హైడ్రా, జీహెచ్‌ఎంసీ, వాటర్ వర్క్స్ విభాగాలు బాధ్యత తీసుకోవాలని సిఎం రేవంత్ ఆదేశించారు. మంచి ఫలితాలు రాబట్టాలంటే ..జోనల్ కమిషనర్లు ప్రతీ రోజు ఫీల్డ్‌లో ఉండాల్సిందేనని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ ఏరియాను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసుకోవాలనే తెలంగాణ రైజింగ్ – 2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసుకున్నామని వ్యాఖ్యానించారు. క్యూర్ పరిధిలోని సిటీని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 వార్డులుగా పునర్వ్యవస్థీకరించామని చెప్పుకొచ్చారు. పరిపాలనను పట్టాలెక్కించాలనేదే తమ ఆలోచన అని తెలిపారు. హైదరాబాద్ నగరంలో అత్యంత సంక్లిష్టమైన సమస్య చెత్త నిర్వహణ అని వివరించారు. కోర్ అర్బన్ రీజియన్‌ను ప్రక్షాళన చేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. జోన్‌ల వారీగా సంబంధిత సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత జోనల్ కమిషనర్‌లదేనని స్పష్టం చేశారు. సిటీలో కాలుష్య నియంత్రణకు అవసరమైన పూర్తిస్థాయి ప్రక్షాళన తీసుకుంటున్నామని వెల్లడించారు సీఎం రేవంత్‌రెడ్డి. చెరువులు, నాలాలు, చెత్త డంపింగ్ ఏరియాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నెలకు మూడు రోజులు శానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని దిశానిర్దేశంచేశారు. రోడ్లపై ఎక్కడా చెత్త కనిపించడానికి వీల్లేదని ఆదేశాలు జారీ చేశారు. అలాగే, రోడ్లపై గుంతలు కనిపించొద్దని సూచించారు. జనన, మరణ ధ్రువీకరణ, ట్రేడ్ లైసెన్సులు, ఇతర ధ్రువపత్రాల జారీకి టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ టెక్నాలజీని ఉపయోగించి ప్రజలకు పారదర్శక సేవలు అందించాలని మార్గనిర్దేశం చేశారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, అపార్ట్‌మెంట్ అసోసియేషన్ లతో కమ్యూనికేషన్ ఉండేలా చూసుకోవాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. హైడ్రా, జీహెచ్‌ఎంసీ, వాటర్‌వర్క్స్ విభాగాలు నాలాల పూడిక తీత పనులు జనవరి నుంచి ప్రారంభించాలని నిర్దేశించారు. నగరంలో వీధి దీపాలు సరిపడా ఉండేలా చూసుకోవాలని సూచించారు. క్యూర్ ఏరియాలో ఆయా విభాగాల అధికారులను సమన్వయం చేసే బాధ్యత స్పెషల్ సీఎస్ చూసుకుంటారని పేర్కొన్నారు. దోమల నివారణ, అంటువ్యాధులు ప్రబలకుండా జోనల్ కమిషనర్ ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతీ పది రోజులకోసారి గార్బేజ్ క్లియరెన్స్ డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. ఎక్కడ సమస్య తలెత్తినా పరిష్కరించేందుకు టోల్ ఫ్రీ నంబర్‌కు వీలైనంత స్పీడ్‌గా రెస్పాన్స్ అవ్వాలని మార్గనిర్దేశర చేశారు. వచ్చే ఐదేళ్లకు యాక్షన్ ఎలాన్ రూపొందించుకోవాలని సూచించారు. అధికారులు అందరూ కలిసి పనిచేస్తేనే నగరం భవిష్యత్ బాగుంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# యూరియా సరఫరా కొనసాగుతోంది

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రానికి వివిధ రకాల ఎరువులుగా మొత్తం 20.10 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, అందులో 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించినట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుండి అక్టోబర్ నెల నుండి ఇప్పటివరకు రాష్ట్రానికి 5.60 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉండగా, ఇప్పటికే 5.84 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయినట్లు పేర్కొన్నారు. కేటాయించిన పరిమాణం కంటే 24 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అధికంగా జరిగిందని తెలిపారు. రబీ సీజన్‌లో ఇప్పటివరకు రైతులు 3.71 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కొనుగోలు చేశారని, ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కలిపి 2.15 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు, అంటే 47.68 లక్షల సంచులు అందుబాటులో ఉన్నాయని మంత్రి వెల్లడించారు. రబీ సీజన్‌కు అవసరమైనంత యూరియా రాష్ట్రంలో పూర్తిగా అందుబాటులో ఉంది. రైతులు ఎటువంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి కేటాయించిన మేరకు యూరియా సమయానుకూలంగా రాష్ట్రానికి చేరుతోందన్నారు. ప్రతిపక్ష నాయకుల మాటలు విని, భయాందోళనకు గురయి అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా, అవసరమైన మేరకే రైతులు వినియోగించుకోవాలి అని మంత్రి కోరారు. యూరియా అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరాపై ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తోందని పేర్కొన్నారు. జిల్లాల వారీగా యూరియా నిల్వల వివరాలను వ్యవసాయ శాఖ విడుదల చేసిందని, అన్ని జిల్లాల్లో తగినంత యూరియా నిల్వలు ఉన్నాయని, రైతులకు సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు మంత్రికి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా ఎరువుల సరఫరా వ్యవస్థను క్రమబద్ధంగా నిర్వహిస్తోందని, రబీ సీజన్ మొత్తం యూరియా కొరత తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు, రైతులకు అవసరం ఉన్నంత మేరకు యూరియా సరఫరా చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

# కెసిఆర్ అసెంబ్లీ చర్చకు వస్తారా?

(మొదటి పేజీ తరువాయి)

కానుంది. అయితే కెసిఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారా లేదా అంటూ గత కొన్నాళ్లుగా రాజకీయ వర్గాల్లో జరుగుతున్న వేళ, సోమవారం మాజీ ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. కేవలం కొద్దిసేపు మాత్రమే ఉండి వెళ్లిపోయారు. ఆయనకు బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. సోమవారం ఎట్టకేలకు శాసనసభలో వచ్చి కూర్చున్నారు. సభలోకి వచ్చిన కొద్ది నిమిషాలకే బయటకు వెళ్లిపోయారు. అయితే, ఆయన చర్య గులాబీ శ్రేణుల్లో ఎక్కడలేని ఉత్సాహాన్ని నింపింది. వెంటనే ఇలా వచ్చి అలా వెళ్లిపోయిన కేసీఆర్ తిరిగి కొత్త సంవత్సరం రెండో రోజు నుంచి జరిగే సమావేశాలకు వస్తారా? లేదా? అనే కొత్త చర్చ రాజకీయ వర్గాల్లో, సామాజిక మాధ్యమాల్లో మొదలైంది. కేసీఆర్ తప్పకుండా సభకు వస్తారని, పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు, కృష్ణా జలాల అంశంపై మాట్లాడతారని బీఆర్‌ఎస్ శ్రేణులు గట్టిగా నమ్ముతున్నాయి. ఎందుకంటే కెసిఆర్ వస్తారని, మాట్లాడుతారని గతకొంత కాలంగా హరీష్ రావు, కెటిఆర్‌ఉ చెబుతూ వచ్చారు. సోమవారం కేసీఆర్ శాసనసభకు రావడం ఖరారు కావడంతో అసెంబ్లీ ప్రాంగణంలో ఉదయమే పార్టీ ఎమ్మెల్యేలు ఆయనకు స్వాగతం పలికేందుకు వేచి ఉన్నారు. దాంతో అక్కడంతా హడావుడి కనిపించింది. బీఆర్‌ఎస్ ముఖ్య నేతలు కేటీఆర్, హరీశ్‌రావు, తదితరులు కేసీఆర్‌కు స్వాగతం పలికారు. ఆయన మొదట అసెంబ్లీ లాబీలో తనకు కేటాయించిన ప్రతిపక్ష నేత ఛాంబర్‌లోకి వెళ్లారు. అక్కడే సభకు సంబంధించిన హాజరు నమోదు పత్రంలో సంతకం చేశారు. తర్వాత అసెంబ్లీ హాల్లోకి వెళ్లి కూర్చున్నారు. కొద్ది నిమిషాల్లోనే తన నివాసానికి బయలుదేరి వెళ్లారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు, కృష్ణా జలాల అంశంపై చర్చ జరుపుదామని, కేసీఆర్ సభకు రావాలంటూ ఈ మధ్యకాలంలో అధికార పార్టీ నేతలు సవాల్ విసురుతున్నారు. ఈ నేపథ్యంలోనే జనవరి రెండు లేదా మూడో తేదీన కేసీఆర్ శాసనసభకు వస్తారని బీఆర్‌ఎస్ వర్గాలు తెలిపాయి.

# తెలంగాణ అసెంబ్లీ బిఆర్‌ఎస్ లీడర్ల నియామకం

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయించారు. పార్టీ విప్‌గా దేశపతి శ్రీనివాస్ వ్యవహరిస్తారు. విప్ బాధ్యతలు సభలో సభ్యుల హాజరు, అధికార పార్టీ నేతల ప్రతిస్పందనలను సమీక్షించడం, పార్టీ విధానాలను అమలు చేయడం వంటి కీలక అంశాలను కవర్ చేయనున్నారు. కేసీఆర్ తన అసెంబ్లీ నాయకత్వానికి మద్దతుగా మధుసూదనాచారీని బీఆర్‌ఎస్ ఎలోర్ లీడర్‌గా కొనసాగించారు. అసెంబ్లీ సమావేశాల్లో పార్టీ తొలి ప్రతినిధిగా మధుసూదనాచారీని కొనసాగించడం ద్వారా పార్టీ తీసుకునే ముఖ్యమైన నిర్ణయాల అమల్లో కీలకంగా మారనుంది. కేసీఆర్ ప్రకటన బీఆర్‌ఎస్‌లో సభ్యుల కృషిని ప్రోత్సహించడమే కాకుండా, అసెంబ్లీలో పార్టీ స్థిరత్వాన్ని సుస్థిరంగా ఉంచడానికి దోహదపడుతుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఈ మార్పుల ద్వారా సభలో సమన్వయంగా పనిచేయడం, విధానాలను సమర్థవంతంగా అమలు చేయడం వంటి లక్ష్యాలను సాధించగలుగుతారని తెలిపారు. డిప్యూటీ ఎలోర్ లీడర్స్, ఉప నేతలు, విప్‌లు అందరికీ మార్గదర్శకత్వం అందించడం ద్వారా బీఆర్‌ఎస్ తెలంగాణ అసెంబ్లీలో మరింత ప్రభావవంతంగా వ్యవహరిస్తుందని బీఆర్‌ఎస్ నేతలు భావిస్తున్నారు. కేసీఆర్ ప్రకటించిన కొత్త నాయకత్వ నిర్మాణం బీఆర్‌ఎస్ శక్తిని మరింత పెంచుతూ, అసెంబ్లీలో పార్టీ స్థానాన్ని బలంగా వినిపించేందుకు దోహదపడనుందని ఆ పార్టీ నేతలు అంటున్నారు. బీఆర్‌ఎస్‌లో సభ్యుల కోసం సమర్థమైన నేతృత్వం, విధాన అమలు, సభలో సమన్వయం వంటి అంశాలు ఈ మార్పుల ద్వారా మరింత కీలకంగా మారుతాయని గులాబీ పార్టీ నేతలు చెప్పుకొచ్చారు.

# గ్రూప్-2 అభ్యర్థులకు బిగ్ రిలీఫ్

(మొదటి పేజీ తరువాయి)

నోటిఫికేషన్‌పై రిజర్వేషన్ల విధానాన్ని సవాల్ చేస్తూ పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా రిజర్వేషన్ రోస్టర్‌ను పాటించాలని కోరుతూ అభ్యర్థులు పిటిషన్లు దాఖలు చేశారు. 2023లో విడుదలైన గ్రూప్–2 నోటిఫికేషన్‌ను రద్దు చేసి, పాత నోటిఫికేషన్‌కు బదులు కొత్త నోటిఫికేషన్ జారీ చేయాలని అభ్యర్థులు కోరారు. రిజర్వేషన్ల పాయింట్లను సవాల్ చేస్తూ, ప్రభుత్వ నిర్ణయాలు సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ విషయంపై విచారణ జరిపిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, రిజర్వేషన్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను తిరస్కరించింది.

# బంగ్లా చొరబాట్లను ప్రోత్సహిస్తున్న మమత

(మొదటి పేజీ తరువాయి)

ప్రయోజనం కోసం టీఎంసీ పార్టీ బంగ్లాదేశీయుల చొరబాట్లను ప్రోత్సహిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమిని ఇవ్వకపోవడం వల్లే భారత్–బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కేంద్రం కంచె వేయలేక పోతోందని ఆరోపించారు. సరిహద్దుల్లో చొరబాట్లు కేవలం బెంగాల్‌కు సంబంధించిన సమస్య మాత్రమే కాదని.. మొత్తం దేశానికి సంబంధించిన సమస్యని అన్నారు. వీటివల్ల మన సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు కనుమరుగవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. 2026 ఎన్నికల్లో రాష్ట్రంలో భాజపానే అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే సరిహద్దుల వద్ద చొరబాట్లను ఆపుతామని.. అక్రమ వలసదారులను బెంగాల్ నుంచి తరిమి కొడతామని హామీ ఇచ్చారు. హింసాత్మక రాజకీయాలను సృష్టించడంలో వామపక్షాలను టీఎంసీ అధిగమించిందని అమిత్‌షా న్నారు. మమత పాలనలో రాష్ట్రంలో హింస, అవినీతి రాజ్యమేలాయని..ఆమె అవినీతి వల్లే 15 ఏళ్లుగా బెంగాల్ అభివృద్ధి కుంటుపడిందని పేర్కొన్నారు. కేంద్రం అందించే పథకాలు కూడా ఇక్కడి ప్రజలకు అందకుండా టీఎంసీ పార్టీ అడ్డుపడుతోందని ఆరోపించారు. ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలంటే భాజపాను గెలిపించాలని ప్రజలను కోరారు. తాము అధికారంలోకి వస్తే బెంగాల్‌లో పరిశ్రమలు ఏర్పాటు చేసి, ఉద్యోగాలు కల్పిస్తామని..రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని హామీ ఇచ్చారు.

# బెంగాల్లో భూమి ఇవ్వడం వల్లనే ప్రాజెక్టులు వచ్చాయి

**తొలి అక్షరం/కోల్‌కతా,డిసెంబర్ 30:** బెంగాల్‌పై కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు దగ్గరపడుతుండడంతో బెంగాల్‌లో ఉగ్రవాద నెట్‌వర్క్‌లు విస్తరిస్తున్నాయని అమిత్ షా అన్నారని మమత పేర్కొన్నారు. ఉగ్రవాదులు ఇక్కడ ఉంటే పహల్గాం, దిల్లీలో ఉగ్రదాడులు చేసింది ఎవరని ప్రశ్నించారు. బెంగాల్ ప్రభుత్వం స్థలం ఇవ్వకపోవడం వల్లే సరిహద్దుల్లో కంచె నిర్మించలేకపోతున్నామని అమిత్ షా చేసిన వ్యాఖ్యలను మమత ఖండించారు. పెట్రాపోల్, చంగ్రబంధ సరిహద్దుల్లో ఇప్పటికే తమ ప్రభుత్వం భూమిని ఇచ్చిందన్నారు. తాము స్థలాన్ని ఇవ్వడం వల్లే రాష్ట్రంలో అన్ని రైల్వే ప్రాజెక్టులు వచ్చాయన్నారు. భాజపా నేతలు చెప్పే అబద్ధపు మాటలను బెంగాల్ ప్రజలు నమ్మరన్నారు. తమ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు రాష్ట్రంలో ఎన్నికలకు ముందు కేంద్రం 'ఎస్‌ఐఆర్' పేరుతో కుట్ర పన్నుతోందని వ్యాఖ్యానించారు. సర్ ప్రక్రియను ఇంత హడావిడిగా చేయడం కుట్ర కాదా అని అన్నారు.

# తెలంగాణలో అదుపులో శాంతిభద్రతలు

(మొదటి పేజీ తరువాయి)

వర్షాలు, వరదల సమయంలో పోలీసులు సహాయక బృందాలతో సమన్వయంగా పని చేశారని చెప్పారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయన్నారు. జాతీయ, అంతర్జాతీయ సభలను అడ్డంకులు లేకుండా జరుపుకున్నామని టీజీ పోలీస్ బాస్ చెప్పారు. ఫుట్‌బాల్ ఆటగాడు మెస్సీ పర్యటన కూడా విజయవంతమైందని అన్నారు. తెలంగాణ స్టేట్ పోలీసింగ్‌లో టాప్ ప్లేస్‌లో ఉందని తెలిపారు. తెలంగాణ టూరిస్ట్ పోలీస్ విభాగం పెట్టామని, అందులో 80 మంది సిబ్బంది ఉన్నారని చెప్పారు. ఫీడ్ బ్యాక్ కోసం ప్రతి పోలీస్‌స్టేషన్‌లో క్యూఆర్ కోడ్ పెట్టినట్లు డీజీపీ వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ కేసుతోపాటు ఐబొమ్మ రవి కేసుపైనా ఆయన స్పందించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు ప్రస్తుతం సుప్రీంకోర్టులో విచారణలో ఉందని, ఈ కేసులో ఎవరి ప్రమేయం ఉన్నా వదిలే ప్రసక్తే లేదని చెప్పారు. ఐబొమ్మ రవి కేసులో ఏం చేయాలో తమకు తెలుసని అన్నారు. 2024తో పోలిస్తే 2025లో రోడ్డు ప్రమాదాల సంఖ్య 5.6 శాతం పెరిగిందని అన్నారు. అత్యాచారం కేసులు కూడా 2024తో పోల్చితే 2,945 నుంచి 2,549కి తగ్గాయని చెప్పారు. దోపిడీ కేసులు 703 నుంచి 512కు తగ్గాయన్నారు. అల్లర్ల కేసులు 324 నుంచి 186కు తగ్గాయని చెప్పారు. కిడ్నాప్ కేసులు 1525 నుంచి 1145కు తగ్గాయని చెప్పారు.

# జలదోపిడీ జరుగుతున్న చలనం రాదా..?

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ..ఏపీ నిర్మిస్తోన్న గోదావరి – బనకచర్ల ప్రాజెక్ట్‌కు సీడబ్ల్యూసీ అనుమతి వచ్చిందని ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్ర అభిప్రాయం లేకుండా సీడబ్ల్యూసీ ఎలా అనుమతి ఇస్తోందని ప్రశ్నల వర్షం కురిపించారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును నిర్మిస్తే తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఇంత జరుగుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుందని ఆక్షేపించారు హరీశ్‌రావు. మంత్రి ఉత్తమ్ అసెంబ్లీలో ప్రతిసారి బీఆర్‌ఎస్ నాయకులను విమర్శించడమే సరిపోతోందని విమర్శించారు. నీటి వాటా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిద్ర పోతుందా.. నిద్ర పోతున్నట్లు నటిస్తుందా అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. తాను ఎటువంటి ఫేక్ రాజకీయాలు చేయడం లేదని స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుకు సీడబ్ల్యూసీ అనుమతి ఇచ్చేందుకు కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి ఎంత ధైర్యమని నిలదీశారు. బనకచర్ల ప్రాజెక్టుకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేస్తే తాము సంపూర్ణ మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టుపై సీడబ్ల్యూసీ అనుమతి రద్దు చేయాలని ఢిల్లీలో ధర్నా చేద్దామని హరీశ్‌రావు సూచించారు.


# జివో 252తో జర్నలిస్టులకు అన్యాయం

**- మంత్రి పొంగులేటిని కలిసిన యూనియన్ నేతలు**

**- అక్రిడిటేషన్ల గడువు మరో 2నెలలు పొడిగింపు**

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 30:** అక్రిడిటేషన్‌ల విషయంలో ప్రభుత్వం విడుదల చేసిన జీవో 252తో తమకు అన్యాయం జరుగుతుందని డెస్క్ జర్నలిస్టులు గడిచిన వారం రోజులుగా ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ క్రమంలో డెస్క్ జర్నలిస్టులకు అన్యాయం జరగకుండా చూడాలని కోరుతూ.. టీడబ్ల్యూజేఎఫ్, డీజేఎఫ్టీ నేతలు మంగళవారం సమాచార, ప్రసార శాఖ మంత్రి పొంగులేటిని కలిశారు. డెస్క్ జర్నలిస్టులకు గతంలో లాగే అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, జీవో 252 ని సవరించాలని మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లారు. స్పోర్ట్స్, కల్చరల్, ఫీచర్ ప్రతినిధులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని ఫెడరేషన్ నేతలు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టు సంఘాల వినతిపై మంత్రి పొంగులేటి కూడా సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. రిపోర్టర్లతోపాటు డెస్క్ జర్నలిస్టులకు అన్ని సౌకర్యాలు ఉంటాయని, డెస్క్ జర్నలిస్టులు ఎలాంటి అపోహలు పడొద్దని ఆయన చెప్పినట్లు తెలిసింది. త్వరలోనే జర్నలిస్టు సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి, వారి అపోహలను తొలగించే ప్రయత్నం చేస్తానని కూడా చెప్పినట్లు సమాచారం. జర్నలిస్టులకు ఇబ్బంది లేకుండా జీవో 252ను సవరిస్తామని మంత్రి చెప్పనట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే నోటిఫజకేషన్ త్వరాలో వెలువడనున్న తరుణంలో ఆలస్యం కాకుండా ప్రస్తుతం ఉన్న అక్రిడేషన్ల గడవును మరో రెండు నెలలు పెంచారు. సమాచారశాఖ ప్రకటన విడుదల చేసింది. ఫిబ్రవరి 28 వరకు గడువు పొడిగిస్తూ సమాచారశాఖ కమిషనర్ ప్రియాంక ప్రకటన విడుదల చేశారు.

# జనవరి 2న గోపా ఆధ్వర్యంలో గౌడ సర్పంచులకు సన్మానం




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 30:** తాజాగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా గెలిచిన గౌడ సర్పంచ్లకు గోపా మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనవరి 2వ తారీకు శుక్రవారం రోజు శాలువాలతో సన్మానించడం జరుగుతుందని గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్, తొర్రూరు డివిజన్ అధ్యక్షులు తాళ్ల పెల్లి రమేష్ గౌడ్ లు తెలిపారు. మంగళవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో వారు సంయుక్తంగా మాట్లాడుతూ మండలంలోని వెలికట్ట శివారులో ఉన్న వికాస్ హైస్కూల్ లో సాయంత్రం 4 గంటలకు సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి గోపా సభ్యులు,గౌడ సంఘ నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎస్ఎస్ పిజిఏ అధ్యక్షులు చీకటి అశోక్ గౌడ్, సంఘ సలహాదారులు కోటగిరి కుమార్ గౌడ్,దేశగాని కుమార్ గౌడ్, ట్రెజరర్ శోభన్ బాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి యూరియా కొరత లేదు...

**• రైతులు యూరియాను సద్వినియోగం చేసుకోవాలి: తొర్రూర్ తాసిల్దార్ జి. శ్రీనివాస్...**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 30:** తొర్రూర్ మండలంలో యూరియా కొరత లేకుండా రైతులకు సరిపడా బస్తాలు అందుబాటులో ఉన్నాయని మంగళవారం స్థానిక తాసిల్దార్ ఆఫీస్ లో విలేకరుల సమావేశంలో తాసిల్దార్ జి శ్రీనివాస్ వ్యవసాయ శాఖ అధికారి రామ నరసయ్య వెల్లడించారు, తాసిల్దార్ జి శ్రీనివాస్ మాట్లాడుతూ. మండలంలో ప్రవేట్ షాపులతోపాటు పిఏసిఎస్ నిర్వహించే సెంటర్లలో కూడా సరిపడా యూరియా బస్తాలు అందుబాటులో ఉంటుందని రైతులకు కావలసిన మేరకు వారి పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, వెంట తీసుకొని వెళ్లి బస్తాలు తీసు కోవచ్చని ఇక ముందు కూడా ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు,సాంకేతిక కారణాల వల్ల యాప్ పని చేయడం లేదని త్వరలోనే యాప్ అందుబాటులోకి వస్తుందని ప్రజలు యాప్ ద్వారానే బుక్ చేసుకుంటే ఏలాంటి ఇబ్బంది ఉండదని వారు సూచించారు, అదేవిధంగా యూరియా బస్తాలు ఎమ్మార్పీ రేట్ కు మాత్రమే అందుబాటులో ఉంటుంది అని తెలిపారు. తొర్రూర్ మండలానికి 100 టన్నుల యూరియా అవసరముందని ఉన్నత అధికారులకు విన్నవించడం జరిగిందని వారు కూడా సానుకూలంగా స్పందించి ఇకముందు కూడా యూరియా తీవ్రత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు అని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి రామ నర్సయ్య, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ గ్రామాల అస్తిత్వాన్ని దెబ్బతీస్తే సహించం

**• వలస వచ్చిన గిరిజనేతరులపై చర్యలకు డిమాండ్**

**తొలి అక్షరం/ఏన్కూర్. డిసెంబర్ 30:** ఏన్కూరు మండల పరిధిలోని ఏజెన్సీ గిరిజన గ్రామాల హోదాను మార్చేందుకు కొందరు గిరిజనేతరులు చేస్తున్న కుట్రలను అడ్డుకోవాలని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కొమరం భీమ్ ఫౌండేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ, మండలంలోని ఏన్కూర్, నాచారం, ఆరికాయలపాడు, జన్నారం గ్రామాలను ఏజెన్సీ గ్రామాలు కావని చిత్రీకరించేందుకు కొందరు స్వార్థపరులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. **వలస వచ్చి.. హక్కులకు భంగం** కృష్ణా జిల్లా, ఇతర ప్రాంతాల నుండి ఉపాధి కోసం వలస వచ్చిన గారపాటి అశోక్, పొన్నం హరికృష్ణ, గుత్తా నాగేశ్వరరావు, ప్రతాపనేని రవి తదితరులు స్థానిక గిరిజన చట్టాలకు, భారత రాజ్యాంగ హక్కులకు విఘాతం కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. షెడ్యూల్డ్ ప్రాంతాలలో బయటి వ్యక్తులు స్థిరపడటం రాజ్యాంగంలోని ఆర్టికల్ 19/5 ప్రకారం ఉల్లంఘన క్రిందకు వస్తుందని గుర్తుచేశారు. **చరిత్రను వక్రీకరిస్తున్నారు** 1949 నాటి ఫసీలీ 1359 గెజిట్ నోటిఫికేషన్, 1954 ఫిబ్రవరి 2 నాటి నోటిఫికేషన్ ప్రకారం జన్నారం, నాచారం, ఆరికాయలపాడుతో సహా 33 గ్రామాలు పాల్వంచ తాలూకా పరిధిలోని ఏజెన్సీ గ్రామాలుగా స్పష్టంగా గుర్తించబడ్డాయని తెలిపారు. అయితే, ప్రస్తుతం కొందరు తప్పుడు ఆధారాలతో 75 ఏళ్ల క్రితం నాటి గెజిట్‌ను సవాలు చేస్తూ కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల సుప్రీంకోర్టు యూనియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ రాకేష్ కుమార్ కేసులో, హైకోర్టులు ఇచ్చిన తీర్పుల ప్రకారం, ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరుల జోక్యం చెల్లదని స్పష్టం చేసిన విషయాన్ని వారు ప్రస్తావించారు. గిరిజన గ్రామాల చరిత్రను వక్రీకరిస్తూ, రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్న వారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పూసం సుధీర్ కుమార్, వర్సా రాంబాబు, వాసం శ్రీకాంత్, వర్సా నాగరాజు, లింగాల శ్రీకాంత్, బండ్ల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు టీచర్స్ క్లబ్‌కు అవార్డుల పంట

**• బెస్ట్ క్లబ్ ప్రెసిడెంట్ అవార్డు అందుకున్న టీచర్స్ క్లబ్ అధ్యక్షుడు సురేష్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 30:** లయన్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320 ఎఫ్ ఆధ్వర్యంలో శాయంపేట లయన్స్ భవనంలో బెస్ట్ అవార్డులను అందజేశారు. ఈ అవార్డ్స్ నైట్స్‌లో భాగంగా 2024-25 సంవత్సరంలో చింతల సురేష్ టీచర్స్ క్లబ్ అధ్యక్షులుగా పనిచేసిన కాలంలో చేసిన వివిధ సేవా కార్యక్రమాలకు బెస్ట్ క్లబ్ ప్రెసిడెంట్ అవార్డు స్వీకరించారు. ఈ అవార్డును చింతల సురేష్ కుందూరు వెంకట్ రెడ్డి డిస్ట్రిక్ట్ గవర్నర్ (2024 బి25), ప్రస్తుత గవర్నర్ చంద్రశేఖర ఆర్య,ఎఫ్ విడి జి నరహరి సుధాకర్ రెడ్డి, ఎస్ వి డి జి పుట్ట హరికిషన్ రెడ్డి, పి డి జి లు కుందూరు రాజేందర్ రెడ్డి, తమ్మెర లక్ష్మీ నరసింహారావు పలువురు జిల్లా లయన్స్ నాయకుల చేతుల మీదుగా చింతల సురేష్ అవార్డును అందుకున్నారు. తొర్రూరు టీచర్స్ క్లబ్ కు బెస్ట్ గ్లోబల్ సర్వీస్ ఆక్టివిటీ అవార్డు,డిస్టిక్ బెస్ట్ రూరల్ క్లబ్ బ్యానర్ అవార్డును పలువురు లయన్స్ జిల్లా నాయకుల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా డిస్టిక్ గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య,కుందూరు వెంకట్ రెడ్డి(2024-25) డిస్ట్రిక్ట్ గవర్నర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో తొర్రూరు టీచర్స్ లయన్స్ క్లబ్ సభ్యులు వివిధ రకాల సేవా కార్యక్రమాలతో పాటు అవగాహన సదస్సులు,డయాబెటిక్,హెల్త్ క్యాంపులు,ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన సామాగ్రి,అవసరార్థులను ఆదుకుని,వరద ముంపు బాధితులకు ఆహార పొట్లాలు అందించి ప్రభుత్వ పాఠశాలలో చదివే బాల బాలికలకు సైకిళ్ళు, స్టడీ మెటీరియల్స్ పంపిణీలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలను చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లయన్ లీడర్స్ హబీబ్, తుమ్మాటి వెంకట్ రెడ్డి,పాలడుగు కిరణ్ కుమార్, రేగురి వెంకన్న, వి. శారద,దామెర సరేష్, చిదిరాల నవీన్ కుమార్, నాగవాణి,టీచర్స్ క్లబ్ ప్రస్తుత అధ్యక్షులు ఎద్దు వెంకన్న, కోశాధికారి తోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్య వైశ్య ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం

**వాసవి క్లబ్ అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో...**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 30:** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేసి గెలిచిన, వైశ్య, ప్రజాప్రతినిధులకు మంగళవారం వాసవి క్లబ్ అధ్యక్షుడు చిదిరాల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. మండలంలోని సోమారం గ్రామం కు సర్పంచ్ గా ఎన్నికైన కొమరవెల్లి లింగమూర్తి, చీకటాయపాలెం గ్రామం కు సర్పంచ్ గా ఎన్నికైన చిదిరాల కృష్ణమూర్తి, వెంకటాపురం గ్రామం ఏడవ వార్డు మెంబర్గా ఎన్నికైన చకిలేల శోభన్ కుమార్ ల కు వాసవి క్లబ్ అధ్యక్షులు చీరాల నవీన్ కుమార్,వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి రాంబాబు కోశాధికారి గోపారపు నిరంజన్ తదితరులు శాలువాలు కప్పి నూతన పెన్నులను బహుకరించి,శుభాభినందనలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మీరు ప్రజాసేవ చేయాలని గ్రామంలో అభివృద్ధి చేస్తూ మంచి నాయకులుగా గుర్తింపు పొందాలని అన్నారు భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు ప్రొద్దుటూరు గౌరీ శంకర్, వాసవి క్లబ్ వైస్ గవర్నర్ గోపారపు రామా ఉపేందర్, వాసవి సీనియర్ సిటిజన్స్ కపుల్స్ క్లబ్ అధ్యక్షులు బిజ్జాల వెంకటరమణ, ప్రతాపని వెంకటేశ్వర్లు, తాటికొండ సదాశివరావు, వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు కొమరవెల్లి వెంకటేష్, వాసవి వనిత క్లబ్ మాజీ అధ్యక్షురాలు దారం గాయత్రి మధు, దామేర సరేశ్ , చౌడవరపు.రాము,మహంకాళి.వెంకటేశ్వర్లు , చిదిరాల సంతోష్, తదితరులు పాల్గొని నూతన ప్రజాప్రతినిధులను సన్మానించి ఆర్యవైశ్య సంఘం అభివృద్ధి కొరకు పాటుపడాలని కోరినారు.

# పురపోరుకు సర్వం సిద్ధం చేయాలి

**• పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్**

**• వసతుల కల్పనలో నిర్లక్ష్యం వద్దు • నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణే లక్ష్యం**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో-తొర్రూరు ప్రతినిధి(సాంబ పస్తం),డిసెంబరు30:** రాబోయే మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శక వాతావరణంలో నిర్వహించేందుకు అధికార యంత్రాంగం కసరత్తును ముమ్మరం చేసింది. మంగళవారం తొర్రూరు పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను మున్సిపల్ కమిషనర్ వి. శ్యాంసుందర్, తహసీల్దార్ జి. శ్రీనివాస్,జి.పి.ఓ క్షేత్రస్థాయిలో సందర్శించి ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. **కనీస సౌకర్యాలపై ఆరా:** ఎన్నికల రోజున ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్ సరఫరా, ఫర్నిచర్ వంటి సౌకర్యాలతో పాటు దివ్యాంగుల కోసం ర్యాంపుల ఏర్పాటును తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రతి కేంద్రంలోనూ మౌలిక వసతులు పక్కాగా ఉండాలని, ఎక్కడా లోపాలకు తావుండకూడదని కమిషనర్ శ్యాంసుందర్ సిబ్బందికి స్పష్టం చేశారు. **భద్రతపై ప్రత్యేక దృష్టి:** పట్టణంలోని సమస్యాత్మక ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దార్ జి.శ్రీనివాస్ సూచించారు. భద్రతా పరమైన అంశాలపై జి.పి.ఓతో చర్చించి నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ఓటర్లు ఎటువంటి భయాందోళనలు లేకుండా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గజలపురం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కుక్కడం యూత్ ఐకాన్ ప్రసన్నరాబర్ట్‌లకు ఘన సన్మానం



**తొలి అక్షరం/మాడుగులపల్లి /డిసెంబర్ 30:** మండలంలోని కుక్కడం గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గా ఎన్నికైన ఊర ప్రసన్న రాబర్ట్ లకు గజలాపురం బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. కుక్కడం మాజీ సర్పంచ్ అలుగుబెల్లి గజలపురం మాజీ ఉప సర్పంచ్ పొలగాని కృష్ణయ్య బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు శేఖర్ వార్డ్ సభ్యులు మద్దిరాల శేఖర్ రెడ్డి,సైదులు, గణేష్, మురళి, కుక్కముడి మహేష్, కుక్కముడి వెంకటయ్యలు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీగా భాద్యతలు స్వీకరించిన అక్షాంశ్ యాదవ్



**తొలి అక్షరం/యాదాద్రి:డిసెంబర్ 30:** తాజాగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీగా అక్షాంశ్ యాదవ్ మంగళవారం భాద్యతలు స్వీకరించారు. ఇన్ని రోజులు రాచకొండ కమీషనరేట్ పరిధిలో ఉన్న యాదాద్రి భువనగిరి జోన్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేకంగా యాదాద్రి భువనగిరి జిల్లాగా ఏర్పాటు అయింది. ఈ మేరకు ఇప్పటి వరకు డీసీపీగా భాద్యతలు నిర్వర్తించిన అక్షాంశ్ యాదవ్ ఎస్పీగా భాద్యతలను స్వీకరించారు.

# రామన్నపేటలో ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు





**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 30:** స్థానిక పట్టణ కేంద్రంలో పాత బస్టాండ్ ఆవరణలో గల ప్రసిద్ధిగాంచిన చెన్నకేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలి ఏకాదశి సందర్భంగా స్వామివారు ఉత్తర ద్వారం నుండి భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణమంతా గోవింద నామస్మరణతో మర్మోగిపోయింది. ఈ వేడుకలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి వార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి భక్తులు తరించారు. రామన్నపేట సర్పంచ్ గరిక సత్యనారాయణ,ఉపసర్పంచ్ మోటె రమేష్ మరియు వార్డు సభ్యులు, నాయకులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి శుభవేళ స్వామివారి సేవలో హెచ్.ఎల్.సి చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి

**తొలి అక్షరం/సింహాద్రిపురం డిసెంబర్ 30:-** ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం సింహాద్రి పురంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి సతీసమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు.?ఉత్తర ద్వారం ద్వారా గోవిందుని దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి,వేద ఆశీర్వచనం గావించారు. ఆ శ్రీనివాసుని కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని వారు ప్రార్థించారు.


# నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు ధన్యవాదాలు

**- లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, షాద్ నగర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్**



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 30:** సంవత్సరాలు పైబడిన లారీలు ఫిట్నెస్ క్రమంలో రెనివల్ విషయంలో కేంద్రం విధించిన పన్నును రద్దు చేసే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శాసనసభ దృష్టికి తీసుకురావడం అభినందనీయమని తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, షాద్ నగర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్ అభినందించారు.అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శ్రీ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం లారీ ఓనర్స్ సమస్యలపై మాట్లాడారనీ ఆయన వివరించారు. రాష్ట్రంలో లారీ ఓనర్స్ సంభధించిన అంశం దాదాపు 6 సంవత్సరాలు పైబడిన లారీలు ఫిట్నెస్ క్రమంలో రెనివల్ గతంలో 1000 రూపాయలు ఉండేది.. క్రేంద ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెనివల్ 30,000 వేలు ఖర్చు అవుతుంది కాబట్టి దాని వెసులుబాటు ఇచ్చి లారీ ఓనర్స్ ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారనీ ఆయన తెలిపారు.

# సమస్యకు వెంటనే స్పందించిన ఉప సర్పంచ్ గద్దల పరమేశ్వర్






**తొలి అక్షరం/పెద్దవంగర డిసెంబర్ 30:** మండలంలోని అవతపురం గ్రామంలో ఎనిమిదో వార్డులోని మురికి కాలువలు గత కొన్ని నెలలుగా శుభ్రం చేయట్లేదని గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ ,కార్యదర్శి వార్డు సభ్యులు తెలియజేయగా గ్రామ ఉపసర్పంచ్ గద్దల పరమేశ్వర్ వెంటనే స్పందించి గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందిలతో వెంట ఉండి 8 వార్డులోని మురికి కాలువలు అన్నిటిని శుభ్రం చేయించడం జరిగింది. ఇప్పటినుండి నెలకొకసారి అన్ని వార్డులోని మురికి కాలువలు అన్నిటిని శుభ్రంగా ఉంచుతామని ప్రతి ఒక్కరు కూడా వారి వారి ఇంటికి ఇనుకుడు గుంతని ఏర్పరచుకోవాలని, బహిరంగ ప్రదేశాల్లో తడి చెత్త ,పొడి చెత్తను వేయరాదని. మీ యొక్క ఇంటి తో పాటు వార్డు మొత్తాన్ని కూడా శుభ్రంగా ఉంచి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, గ్రామ సర్పంచ్ గారి ఆదేశాల మేరకు నేడు 8వ వార్డులోని మురికి కాలువలను శుభ్రం చేయించడం జరిగిందని తెలియజేశారు.

# తిరుమల శ్రీవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**తొలి అక్షరం/హన్మకొండ,డిసెంబర్ 30:** వైకుంఠ ఏకాదశి



పర్వదినం సందర్భంగా తిరుమల శ్రీవారిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కుటుంబ సమేతంగా వైకుంఠ ద్వార ప్రవేశం చేసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వీరికి వేద పండితులు వేద ఆశీర్వదం అందించగా ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా స్వామి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి చెందాలని, రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వైకుంఠనాథుడిని ఎంపీ డా.కడియం కావ్య వేడుకున్నారు.

# ఆదర్శ గ్రామంగా లక్ష్యంగా పనిచేస్తా...

**• కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ సర్పంచ్ పల్లివాడ**



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 30:** రామన్నపేట మండలం పల్లివాడ గ్రామంలో గ్రామ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ గ్రామంలో ఉన్న యువకులతో విద్యావంతులతో మేధావులతో గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించినారు అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో పల్లివాడ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానని గ్రామంలో ఉన్న ప్రజల అందరి సహకారంతో అధికారుల సహకారంతో ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామంలో ఉన్న ప్రజల ఆరోగ్య రక్షణ దృష్టిలో ఉంచుకొని నిషేధిత గుట్కా తంబాకు ఎవరైనా గ్రామంలో అందరి సహకారంతో అమ్మకుండా చూస్తానని గ్రామంలో సిసి రోడ్లపై ట్రాక్టర్ విలుసులు ఎవరు ఉపయోగించరాదని ప్రతిరోజు గ్రామ వ్యాప్తంగా చెత్త ట్రాక్టర్ వస్తుంది అని ప్రజలు చెత్తను ట్రాక్టర్లో వేయాలని ప్రతి వార్డు శుభ్రంగా ఉంచుకునే బాధ్యత ఆ వార్డు సభ్యులకు ఉంటుందని గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థలో ప్రతి వారం చొప్పున బ్లీచింగ్ పౌడర్ ఏర్పాటు చేయడం జరుగుతుందనివారంలో రెండు రోజులు స్థానికంగా ఉన్న డాక్టర్ల సహకారంతో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉన్న అన్ని రకాల టెస్టులు నిర్వహించి వారి సహకారంతో ఆరోగ్య గ్రామంగా తీర్చిదిద్దడం జరుగుతుంది అనిపరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు పాటించాలని మండలంలో గ్రామానికి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలంటే ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత ప్రమాణాలతో పాటు పరిసరాల శుభ్రతగా పాటించాలని యువకులు ముఖ్యంగా వివిధ రకాల కాంపిటేషన్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ కావడానికి గ్రామంలో మంచి లైబ్రరీ ఏర్పాటు చేసి వారికి కావాల్సిన మెటీరియల్ అందుబాటులో ఉంచుతానని తెలిపినారు

# మాడుగులపల్లి మండల ప్రజలకు పోలీసు శాఖ కఠిన హెచ్చరికలు




**తొలి అక్షరం/మాడుగులపల్లి/ డిసెంబర్ 30:** జిల్లా ఎస్పీ శర చంద్ర పవార్ ఆదేశాల మేరకు మాడుగులపల్లి ఎస్ ఐ ఎస్. కృష్ణయ్య మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరులసమావేశంలో మండల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల పేరుతో అర్ధరాత్రి పూట రోడ్లపై కేకులు కట్ చేయడం, టపాసులు కాల్చడం, మద్యం మత్తులో అల్లర్లు సృష్టించడం వంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే తప్పకుండా క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు.మద్యం మత్తులో మహిళల పట్ల అసభ్యకర ప్రవర్తన, సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించడం, బైక్ సైలెన్సర్ సౌండ్లు, అనవసర హారన్ శబ్దాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం, రహదారులపై ట్రాఫిక్కు ఆటంకం కలిగించడం వంటి చర్యలపై ఎలాంటి మినహాయింపులు లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి, వాహనాలు సీజ్ చేయడంతో పాటు జైలుశిక్ష వరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలు తమ విలువైన జీవితం, భవిష్యత్తును ప్రమాదంలో పడేసుకోకుండా శాంతియుతంగా చట్టాలను పాటిస్తూ నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని సూచించారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన పరిణామాలు తప్పవని, ప్రజలకు పోలీసు శాఖ ఎప్పుడు అందుబాటులో అండగా ఉంటుందని ఏమైన ఇబ్బందులు ఎదురైతే ప్రజలు డయల్ 100 కు కాల్ చేసి సంప్రదించాలని ఆయన తెలిపారు.

# బంజరపల్లి సర్పంచ్ భూక్య రమేష్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు

**• ఉప సర్పంచ్ ఎర్ర సుజాత- రాజు**




**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 30:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బంజరపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ భూక్య రమేష్ మరియు ఉప సర్పంచ్ ఎర్ర సుజాత రాజు ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. గ్రామంలో ప్రబలుతున్న సీజనల్ వాదుల పట్ల ప్రజలను అప్రమత్తలం చేయడంతో పాటు గ్రామంలో ఉండే మురికి కాలువలను ఇంటి చుట్టుపక్కల ఉన్నటువంటి పరిసరాలను శుభ్రం చేసుకోవడంతో పాటు దోమల కాటుకు గురి కాకుండా ప్రతి ఒక్కరూ పరిశుభ్రతతో పాటు వారి ఇంటి చుట్టుపక్కల ఉన్నటువంటి డ్రైనేజీ మరియు కుంటలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే సీజనల్ వ్యాధులు మరియు దోమల కాటుకు బలికాకుండా ఉంటారని, మెడికల్ క్యాంపు ద్వారా పరీక్షలు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో బంజరపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జలగం వెంకన్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పొన్నాల స్వామి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది.



# శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలి

**• డీజేలకు అనుమతులు లేవు: ఎస్పీ డా. శబరీష్**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో డిసెంబర్ 30:** శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలి జిల్లా ఎస్పీ వైద్యులు శబరిష్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ ప్రజలకు పలు సూచనలు చేశారు. డిసెంబర్ 31, జనవరి 1 తేదీల్లో ఎలాంటి డీజే కార్యక్రమాలకు అనుమతి లేదని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే శిక్షార్హులవుతారని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రోడ్లపై కేకలు వేయడం, ఓవర్ స్పీడ్‌తో వాహనాలు నడపడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోడ్లపై క్రాకర్స్ కాల్చడం కేకులు కట్ చేయడం నిషేధమని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు.మద్యం మత్తులో అసభ్యంగా ప్రవర్తించడాన్ని సహించబోమని, ముఖ్యంగా మహిళల పట్ల గౌరవంగా వ్యవహరించాలని సూచించారు. “డిసెంబర్ 31 ప్రతి సంవత్సరం వస్తుంది కానీ ప్రాణం ఒక్కటే” అని గుర్తు చేస్తూ, ప్రజలు బాధ్యతాయుతంగా ప్రవర్తించి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, మీడియా మిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# జనవరి 1 నుంచి కొత్త రూల్స్..?

**• ఈ నూతన సంవత్సరం మీ కుటుంబంలో సరికొత్త వెలుగులు**




**తొలి అక్షరం/మాడుగులపల్లి/డిసెంబర్ 30:**మరో కొద్ది గంటల్లో 2025 ముగియబోతుంది. నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టేందుకు అందరూ సిద్ధమవుతున్నారు. న్యూ ఇయర్ సెలబ్రేట్ చేసుకునేందుకు రకరకాల ప్లాన్లు వేసుకుంటున్నారు. కొంత మంది ఫ్రెండ్స్, ఫ్యామిలీతో కలిసి టూర్‌కు వెళుతుండ గా.. మరికొంతమంది ఇంట్లోనే జరుపుకునేందుకు సన్నాహాలు చేసుకుంటు న్నారు. కొత్త ఏడాది వస్తుందంటే అందరిలోనూ నూతనోత్సా హం వస్తుంది.వచ్చే ఏడాది ఏయే పనులు చేయాలనేది ఓ లక్ష్యం పెట్టుకుంటారు.దీంతో పాటు న్యూ ఇయర్ వస్తుందంటే ఆర్థికంగా మనల్ని ప్రభావితం చేసే పలు విషయాల్లో మార్పులు చోటుచేసుకుంటూ ఉంటాయి.బ్యాంకింగ్ నుంచి జీతాల వరకు 2026 లో జరగబోయే మార్పులు ఏంటో ఇప్పుడు చూద్దాం.**క్రెడిట్ రిపోర్ట్‌లో మార్పులు** 2026 నుంచి మీ క్రెడిట్ రిపోర్ట్ అప్డేట్‌లో మార్పులు జరగనున్నాయి. ఇప్పటివరకు 15 రోజులకు ఒకసారి బ్యాంకింగ్ సంస్థలు అప్డేట్ చేస్తుండగా కొత్త ఏడాది నుంచి వారం రోజులకు ఒకసారి ఆ పని చేయాల్సి ఉంటుంది.దీని వల్ల సిబిల్ స్కోర్ విషయం లో మరింత పారదర్శకత ఉంటుందని, సులువుగా రుణాలు పొందేందుకు ఉపయోగపడుతుందని ఆర్బీఐ చెబుతోంది. దీని వల్ల మోసపూరితంగా లోన్లు పొందేవారికి చెక్ పడుతుందని అంటోంది.**సిమ్ వెరిఫికేషన్ తప్పనిసరి** సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్న క్రమంలో కేంద్రం వాటిని అరికట్టేందుకు అనేక నిర్ణయాలు తీసుకుంటోంది. అందులో భాగంగా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌కు కఠిన నిబంధనలు అమలు చేస్తోంది.ఇక నుంచి సోషల్ మీడియా యాప్‌లు వాడాలంటే సిమ్ బైండింగ్ తప్పనిసరి చేసింది. సిమ్ బైండింగ్, వెరిఫికేషన్ చేసాకే యాప్స్ వాడేలా మార్పులు చేయాలని వాట్సప్,టెలిగ్రాం, స్నాప్ చాట్ లాంటి యాప్స్‌ను కేంద్రం ఆదేశించింది.దీంతో కొత్త సంవత్సరం నుంచి దీనిని అమలు చేయను న్నారు.**ప్రభుత్వ ఉద్యోగులకు పండగే** ఇక జనవరి 1వ తేదీ నుంచి 8వ వేతన సంఘం అమల్లోకి రానుంది.దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యో గుల జీతాల్లో మార్పులు జరిగే అవకాశముంది.ఇక 2026 నుంచి ఉద్యోగులకు డీఏ కూడా పెరగనుంది. ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు ఉద్యోగుల కనీస వేతనాలను పెంచడానికి సిద్దమవు తున్నాయి.కొత్త సంవత్సరంలో పెంపును అమల్లోకి తీసుకురా నున్నాయి.**గ్యాస్ సిలిండర్ ధరలు** ప్రతీ నెల 1వ తేదీన వంట గ్యాస్ సిలిండర్ ధరల్లో మార్పులు చోటుచేసు కుంటూ ఉంటాయి.ఆ తేదీన కొత్త రేట్లను ఆయిల్ కంపెనీలు ప్రకటిస్తూ ఉంటాయి.గత నెలలో వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలను కాస్త తగ్గించారు.ఇక జనవరి 1న కొత్త ధరలను ప్రకటించనున్నారు. కొత్త ఏడాదిలో వంట గ్యాస్ సిలిండర్ ధరలు ఎలా ఉంటాయనేది చూడాలి.!

# నూతన సంవత్సర వేడుకల పేరుతో అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**• మరిపెడ మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ గౌడ్ • మద్యం సేవించి వాహనాలు నడిపిన, మద్యం మత్తులో అల్లర్లకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు**



**తొలి అక్షరం/మరిపెడ డిసెంబర్ 30:** అర్ధరాత్రి ఆరుబయట వేడుకలకు అనుమతులు లేవు. సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ మరియు సెక్షన్ 163 దీచీూా అమలులో ఉన్నందున బహిరంగ ప్రదేశాలలో ఐదుగురు అంతకన్నా ఎక్కువ వ్యక్తులు గుమిగూడటం నిషేధం ఆరుబయట ప్రదేశాలలో డి.జె.లు మరియు ఎక్కువ శబ్దాన్ని ఇచ్చే సౌండ్ సిస్టంను వినియోగించరాదు గుంపులు, గుంపులుగా చేరి నడి రోడ్డుపై కేకులు కోసి అల్లర్లు చేయరాదు డిసెంబర్ 31వ తేదీన మరియు జనవరి 1 రోజున మరిపెడ మండల ప్రాంతం అంతట డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ పోలీస్ వారు బందోబస్త్ ఏర్పాటు చేయడం జరుగుతుంది కావున మద్యం సేవించి వాహనాలపై తిరగరాదు హద్దుమీరి ప్రవర్తిస్తే చర్యలు తప్పవు ద్విచక్ర వాహనాలకు సైలేన్సర్ తీసేసి అధిక శబ్దాలతో హోరెత్తించడటం, బాణాసంచా పేల్చడం వంటి వాటి వలన ప్రశాంతతకు భంగం కలిగి వృద్ధులకు, చిన్న పిల్లలకు, రోగులకు, ఇబ్బంది కలుగుతుంది. కావున ఇలాంటి వాటికి పాల్పడితే తగిన చర్యలు తీసుకొనబడును అధిక మత్తు వల్ల విచక్షణ కోల్పోయి దుర్మార్గపు పనులు చేసే అవకాశం ఉంది. అలాగే ప్రమాదాలు సంభవించి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయి మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా. ఈవ్ టీజింగ్ కు పాల్పడినా చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోబడును. తల్లిదండ్రులు ఈవిషయాలను గమనించి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసినదిగా మనవి అదేవిధంగా చైనా మాంజా ఉపయోగించడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాటిని నిషేధించడం జరిగింది. కావున చైనా మాంజా వినియోగించకూడదు అలాగే ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తే చట్టరిత్వం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు

# జాతీయ బీసీ సేన షాద్ నగర్ పట్టణ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**నియామక పత్రాన్ని అందజేసిన జిల్లా అధ్యక్షుడు సదర్ శ్రీను**

**బీసీలను రాజకీయంగా, ఆర్థికంగా బలోపేతం చేస్తాం**

**గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బీసీ సేన బలోపేతానికి పాటుపడతాం**





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 30:** జాతీయ బీసీ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్యాట జయ శ్రీకాంత్ అధ్యక్షతన మంగళవారం జిల్లా కార్యాలయంలో షాద్ నగర్ పట్టణ కమిటీ నిర్వహించారు. ఈ సందర్భంగా షాద్నగర్ పట్టణ అధ్యక్షురాలిగా శ్రీమతి కే. సరస్వతి, కార్యదర్శిగా శ్రీమతి పద్మ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా షాద్నగర్ అసెంబ్లీ ఇన్చార్జిగా ప్యాట జయ శ్రీకాంత్ గారిని నియమిస్తూ జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. బీసీ వర్గాల హక్కుల సాధన, సంక్షేమం కోసం సంఘాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ నియామకాలు జరిగాయని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... బీసీ వర్గాలను చైతన్య పరుస్తూ వారికి రాజకీయంగా,ఆర్థికంగా అన్ని రంగాల్లో ఎదిగేలా తమ వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బీసీ సేనను మరింత బలోపేతం చేసి, హక్కుల సాధన కోసం ఐక్య పోరాటాలు చేపడతామని తెలిపారు. బీసీలకు సంబంధించిన సమస్యలను ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. యువత, మహిళలకు నాయకత్వ అవకాశాలు కల్పిస్తూ..విద్య, ఉపాధి రంగాల్లో ముందుకు తీసుకెళ్లే కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. సామాజిక సమానత్వం,న్యాయం లక్ష్యంగా బీసీ సేన నిరంతరం ప్రజల మధ్య ఉంటూ పోరాడుతుందని, ప్రతి కార్యకర్త ఉద్యమ స్ఫూర్తితో పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు సోప్ప ప్రకాష్, షాద్ నగర్ నియోజకవర్గం యూత్ అధ్యక్షులు పాలాది శ్రీనివాస్, కొందుర్గు మండల అధ్యక్షురాలు అనిత గౌడ్, ఫరూక్‌నగర్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, చౌదర్‌గూడా మండల ఉపాధ్యక్షులు అమృతం దామోదర్, విలేజ్ అధ్యక్షులు పుర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

# రవీంద్ర భారతిలో స్థానిక ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం

**ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో వాకిటి నవకిరని ముదిరాజుకు ఘన సన్మానం**

**ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవాలి.జ్ఞానేశ్వర్**





**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 30:** హైదరాబాద్ రవీంద్ర భారతి వేదికగా ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన ఎలికట్ట గ్రామ సర్పంచ్ వాకిటి నవ కిరణికి, బుడ్డ నరసింహ కు ఘన సన్మాన చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖులు వాకిటి శ్రీహరి, ఈటెల రాజేందర్, కాసాని జ్ఞానేశ్వర్, బండ ప్రకాశ్, కాసాని వీరేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ జిల్లాల నుంచి ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా బుర్ర జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ...స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, ప్రజా సేవతో ఆయా రంగాల్లో తమ సత్తా చాటి ప్రజల మనసు గెలుచుకోవాలని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ పిలుపునిచ్చారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామాల సర్వతోముఖాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రజాసేవే పరమావధిగా భావించి ప్రతి నిర్ణయంలో పారదర్శకత పాటించాలని, గ్రామస్థాయిలో సక్రమ పాలన అందించడం ద్వారానే ప్రజల నమ్మకాన్ని మరింత బలపర్చవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని స్పష్టం చేశారు. రాజకీయ రంగంలో ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిస్తూ ముందుకు సాగితే, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు దక్కుతాయని, వాటి ద్వారా సామాజికంగా విస్తృత సేవలు అందించే అవకాశం కలుగుతుందని తెలిపారు. ముఖ్యంగా విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో గ్రామ ప్రజలను బలోపేతం చేయడంతో పాటు రాజకీయంగా, ఆర్థికంగా ప్రజలు నిలదొక్కుకునేలా పనిచేయాలని సూచించారు. సర్పంచులుగా తమ విధులు, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యలను ప్రథమ ప్రాధాన్యతగా తీసుకొని పరిష్కార మార్గాలు అన్వేషించడమే నిజమైన నాయకత్వమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ప్రమీల, ఈ శ్రీను, రాము, పి. బోనయ్య,సురేష్,కృష్ణయ్య పాల్గొన్నారు.

# ఓసిల హక్కుల సాధన కొరకు చలో వరంగల్ జనవరి 11న

- **ఐక్యతతోనే ఓసీల సమస్యల పరిష్కారం సాధ్యం**
- **ఓసీలకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి**
- **ఓసి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గోపు జయపాల్ రెడ్డి**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 30:** ఐక్యతతోనే ఓసీల సమస్యలు పరిష్కారమవుతాయని ఓసి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గోపు జయపాల్ రెడ్డి అన్నారు. ఓసి జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో 2026 జనవరి 11న హనుమకొండ ఆర్ట్స్ కాలేజీలో నిర్వహించే ఓసీల సింహ గర్జన భారీ బహిరంగ సభ పోస్టర్లను మంగళవారం డివిజన్ కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవనంలో జేఏసీ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం ఓసి జేఏసీ నాయకుడు ముద్దం విక్రమ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు జయపాల్ రెడ్డి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అగ్రవర్ణ పేదల సంక్షేమానికి పాటుపడాలని కోరారు. విద్యా, ఉద్యోగ అవకాశాల్లో ఓసీలకు ఎస్సీ, ఎస్టీ, బీసీల మాదిరి ప్రత్యేక రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. ఓపెన్ కేటగిరిలో అన్ని సామాజిక వర్గాలు పోటీ పడడం వల్ల ఓసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. సామాజిక వివక్షత అంతమొందుతుందని, ప్రస్తుతం ఆర్థిక వివక్షత కొనసాగుతుందన్నారు. ఆర్థిక వెనకబాటు కోణంలో రిజర్వేషన్ ఫలాలు అందించాలన్నారు. సామాజిక భద్రత కోసమే ఓసీల పోరాటమని, ఓసీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. జాతీయస్థాయిలో ఓసీలకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఓసి, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి షరతులు లేని ఐదు సంవత్సరాల కాల పరిమితి కలిగి ఉండాలన్నారు. విద్యా ఉద్యోగ పోటీ పరీక్షల వయోపరిమితి పెంచాలని, బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు టెట్ రాత పరీక్ష అర్హతకు 90 మార్కుల నుండి 70 మార్కులకు తగ్గించాలన్నారు. ఓసీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు. ఓసీల బలం ప్రభుత్వాలకు తెలియజేయడం కోసమే బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని, ఈ సభకు పెద్ద సంఖ్యలో ఓసీలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓసి జెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబ్బ శ్రీనివాసరావు, రాష్ట్ర కోశాధికారి నడిపెల్లి వెంకటేశ్వరరావు,రాష్ట్ర నాయకులు చిలుపూరి ప్రతాప్ రెడ్డి, తొర్రూరు ఓసి జేఏసీ సభ్యులు డాక్టర్ రాజేందర్ రెడ్డి,పొద్దుటూరి గౌరీ శంకర్,అనుమాండ్ల దేవేందర్ రెడ్డి, మచ్చ సురేష్, ఎన్నమనేని శ్రీనివాస్, కందాడి అచ్చిరెడ్డి, కేతిరెడ్డి నరేష్ రెడ్డి, రేపూరి వెంకన్న, ఉపేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, తమ్మెర విశ్వేశ్వర రావు, కందాడి అశోక్ రెడ్డి, తమ్మెర వీరభద్రరావు, తమ్మెర లక్ష్మీనరసింహారావు, సొంటి రెడ్డి భాస్కర్ రెడ్డి,సామ రామ్మూర్తి, మోహన్ రెడ్డి, సదాశివరావు, ఇమ్మడి రాంబాబు,చౌడవరపు రాము పాల్గొన్నారు.

# మదర్ తెరిసా ఎడ్యుకేషన్ సొసైటీ దీప్తి గ్రూప్ హాఫ్ నర్సింగ్ ఇన్స్టిట్యూషన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతం..

- **ఫౌండేషన్ చైర్మన్ పీసీసీ ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య**





**తొలి అక్షరం/మాడుగుల పల్లి/డిసెంబర్ 30:** మాడుగుల పల్లి మండలంలోని ధర్మపురం గ్రామంలో కీర్తిశేషులు శ్రీమతి కొండేటి ముత్తమ్మ జ్ఞాపకార్థం నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం విజయంతంగా కొనసాగింది. మదర్ థేరిసా ఎడ్యుకేషన్ సొసైటీ దీప్తి గ్రూప్ ఆఫ్ నర్సింగ్ ఇన్స్టిట్యూటేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ శరత్ చంద్ర పవార్ లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనునిత్యం పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి బాగోగులను చూసుకోవడమే కాకుండా వారి ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఇలాంటి మెగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం చాలా గర్వించదగ్గ విషయమని అన్నారు. ఆరోగ్య శిబిరానికి వచ్చినటువంటి వివిధ గ్రామాల ప్రజలకు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం పట్ల నిర్వాహకులైన ఫౌండేషన్ చైర్మన్ పీసీసీ ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య చేస్తున్న సేవలను వారు ఈ సందర్భంగా అభినందించారు. వైద్యశిబిరానికి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి తమ ఆరోగ్య పరిక్షలు బిపి షుగర్ ఏంటి స్కోప్ తదితర వైద్య పరీక్షలు చేయించుకున్నారు. రోగులకు అవసరమైన మందులు కళ్లద్దాలు తదితర వైద్య సామాగ్రిని ఉచితంగా అందజేశారు. అనంతరం వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్ లను, వైద్య సిబ్బందిని ఈ సందర్భంగా ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు పున్న కైలాస్ నేత, డాక్టర్లు కొండేటి సౌమ్యశ్రీ ప్రమోద్ కుమార్,డా:కే. దీప్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, స్థానిక సర్పంచ్ కొత్త దశరథ, సైదిరెడ్డి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు రాజకీయ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవు

**- ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి: షాద్‌నగర్ సీఐ విజయ్ కుమార్**



**తొలి అక్షరం,షాద్ నగర్,డిసెంబర్ 30:** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని షాద్‌నగర్ పట్టణ సీఐ విజయ్ కుమార్ హెచ్చరించారు. యువత బరితెగింపు చర్యలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, చిల్లర చేష్టలు చేస్తే తాట తీస్తామని స్పష్టం చేశారు. న్యూ ఇయర్ వేడుకల పేరుతో రోడ్లపై నృత్యాలు చేయడం, మద్యం సేవించి న్యూసెన్స్ సృష్టించడం, ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా ప్రవర్తించడం సహించబోమని తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి పట్టణంలోని కీలక కూడళ్లతో పాటు ప్రధాన రహదారులపై పికెట్లు ఏర్పాటు చేసి ప్రత్యేక పోలీసు బృందాలతో గస్తీ నిర్వహిస్తూ నిరంతర నిఘా కొనసాగిస్తామని వెల్లడించారు. వీధుల్లో కేకులు కట్ చేయడం, డీజేలు పెట్టి హంగామా చేయడం,అధిక శబ్దంతో సౌండ్ పొల్యూషన్‌కు కారణమయ్యే కార్యక్రమాలు నిషేధమని సీఐ స్పష్టం చేశారు. శబ్ద కాలుష్యానికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అలాగే సైలెన్సర్ తొలగించి ద్విచక్ర వాహనాలు నడిపినా, రాష్ డ్రైవింగ్‌కు పాల్పడినా సంబంధిత వాహనాలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నూతన సంవత్సరాన్ని ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకోవాలని,పోలీసులకు సహకరించాలని సీఐ విజయ్ కుమార్ ప్రజలకు సూచించారు. అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత అనవసరంగా రోడ్లపై తిరగరాదని, పోలీస్ ఆంక్షలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు.

# నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి: ఎస్ఐ వంశీధర్



**తొలి అక్షరం/మహబూబాబాద్, డిసెంబర్ 30 :** డోర్నకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామ ప్రజలకు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలను ఎస్సై వంశీధర్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ యొక్క వేడుకలను ప్రజలు శాంతియుతంగా, క్రమబద్ధంగా నిర్వహించుకోవాలని సూచించారు. నూతన సంవత్సరం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ముందస్తు చర్యలు చేపట్టిందని తెలిపారు. వేడుకల సమయంలో మద్యం సేవించి వాహనాలు నడపడం, బైక్ ర్యాలీలు, రోడ్లపై హంగామా చేయడం వంటి చర్యలకు పాల్పడకూడదని హెచ్చరించారు. పబ్లిక్ ప్రదేశాల్లో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ముఖ్యంగా యువత బాధ్యతాయుతంగా ప్రవర్తించి, తమ కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకుని నూతన సంవత్సరాన్ని ఆనందంగా కానీ సురక్షితంగా జరుపుకోవాలని సూచించారు. ప్రజలు పోలీస్ శాఖకు పూర్తిస్థాయిలో సహకరించి, కొత్త సంవత్సరాన్ని సంతోషంగా, శాంతియుతంగా స్వాగతించాలని కోరారు.

# నెక్కొండ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనం

● ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు





**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 30:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఉత్తర ద్వారా దర్శనం ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు జరిగాయి.హరి నామ స్మరణతో హోరెత్తిన ఆలయం..భక్తుల రద్దీతో ఆలయం కిటకిట లాడింది. నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. పక్షం రోజులుగా ధనుర్మాస ఉత్సవంలో కార్యక్రమాలను నిర్వహిస్తున్న అర్చకులు బివిఎన్ శాస్త్రి, వేద జ్యోతిష పండితులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ శాస్త్రి, శ్రీరామలింగేశ్వర సేవాసమితి బాధ్యులు డింగరి శేష పవన్ కుమారాచార్యులు ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. హనుమత్ లక్ష్మణ సమేత శ్రీ సీతారామచంద్రస్వామి ఉత్సవమూర్తులకు పంచామృత అభిషేకాలు నిర్వహించి ముస్తాబు చేశారు. ఆలయంలో కొలువుదీరిన దేవతామూర్తులకు, గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఉదయాన్నే ఆలయంలోని కళ్యాణ వేదిక మండపంలో ఉత్తర దిశగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై ఉత్సవమూర్తులను ఏర్పాటుచేసి భక్తులను ఉత్తర ద్వార దర్శనానికి అనుమతించారు.భక్తులు అమ్మవారికి కుంకుమార్చన, స్వామివారికి తులసి అర్చన చేశారు.భక్తులు సామూహికంగా శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రం, శ్రీ లక్ష్మీ సహస్రనామావళి పారాయణం చేశారు. గోదాదేవి , రంగనాథులను యధాశక్తిగా అర్చించారు. అనంతరం హారతి తీర్థ ప్రసాద వితరణ, వేద ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో శ్రీరామలింగేశ్వరసేవా సమితి ప్రతినిధులు , భక్తులు పాల్గొన్నారు.పూజలు చేసిన సర్పంచ్, చైర్మన్, వార్డు సభ్యులు నెక్కొండ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం ఉత్తర ద్వార దర్శనంలో స్వామివారిని దర్శించుకుని నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ ,ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు కొత్తకొండ గణేష్, హైమావతి శ్రీనివాస్, ఉపసర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్, వార్డు సభ్యులు పూజలు చేశారు. ఈ సందర్భంగా ఇటీవల సర్పంచ్ గా ఎన్నికైన హరి ప్రసాద్ , వార్డు సభ్యులను ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఆలయ అర్చకులు బివిఎన్ శాస్త్రి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి ఆశీర్వాదం అందించారు.పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌ని ఉప సర్పంచ్‌కి పాలక వర్గానికి సన్మానం

● నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్



**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 30:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ఇటీవల జరిగిన 2వ, సాధారణ పంచాయతీ ఎన్నికలలో నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ మరియు ఉపసర్పంచ్ సింగం శ్రావణి –ప్రశాంత్ కు మరియు పాలకవర్గం రావుల మధుకర్ రెడ్డి, మెరుగు విజయ్, జెండా రవి, కందిక హైమ, కక్కెర్ల విజయ, రామరాపు శిరీష, మౌటం మౌనిక,యాట శ్రావణి, చొప్పరి జ్యోతి, మహ్మద్ అమీర్, చల్లా విష్ణు రెడ్డి, ముద్ర బోయిన శ్రీకాంత్, దేవానబోయిన విజేందర్,గెలుపొందిన సందర్భంగా వారికీ శాలువా తో సన్మానం చేసిన నెక్కొండ అంగడి క్రాంట్రాక్టర్స్ పాలకుర్తి ప్రభాకర్ వెనుముద్దల శ్రీధర్ రెడ్డి శెంకషి మహేందర్ ఎడ్ల వెంకన్న వేల్పుల బాలు (కుమారస్వామి )రావుల సతీష్ వెంకన్న మచ్చ శ్రీనివాస్ దండెం రతన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక నిర్మూలనకు సమిష్టి చర్యలు: జిల్లా ఎస్పీ వైద్యులు శబరిష్

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో డిసెంబర్ 31:** బాల కార్మికుల నిర్మూలనకు సమిష్టి చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా ఎస్పీ వైద్యులు శబరిష్ తెలిపారు. సోమవారం జిల్లాలో బాలల భవిష్యత్తును కాపాడే దిశగా "ఆపరేషన్ స్మైల్ XII" కార్యక్రమా పోస్టర్ ను జిల్లా ఎస్పీ అధికారికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించడం, పిల్లల రక్షణ, పునరావాసం వారి హక్కుల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగనున్నట్లు తెలిపారు.జనవరి 1 నుండి 31, 2026 వరకు నిర్వహించనున్న ఈ ప్రత్యేక కార్యక్రమంలోపోలీసు శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, విద్యాశాఖ, ఆరోగ్య శాఖ, చైల్డ్ లైన్ (1098), జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, షీ టీమ్స్, భరోసా కేంద్రం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ తదితర విభాగాలు సమన్వయంతో పనిచేయనున్నాయి.ప్రతి బాలుడు గౌరవంగా జీవించే హక్కు కలిగి ఉన్నాడు. బాలల చిరునవ్వును కాపాడటమే ఆపరేషన్ స్మైల్ యొక్క ప్రధాన లక్ష్యం. బాల కార్మిక వ్యవస్థపై రాజీ పడేది లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమ లక్ష్యాలు బాల కార్మికులను గుర్తించి రక్షించడం,బాధిత పిల్లలకు పునరావాసం కల్పించి విద్యలో చేర్చడం,బాలలపై జరిగే అక్రమ రవాణా, దోపిడీ, దౌర్జన్యాలను అరికట్టడం,ప్రజల్లో అవగాహన పెంపొందించడంప్రజలు ఎవరైనా బాల కార్మికులు లేదా పిల్లలపై జరుగుతున్న అక్రమాలను గమనిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా డయల్ 112 కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.



# షాద్ నగర్ పోలీసు శాఖ పునర్వ్యవస్థీకరణ

**ఇకపై షాద్ నగర్ కు డీసీపీ అధికారి ఏర్పాటు**

**షాద్ నగర్ డిసిపి జోన్ పరిధిలో 9 మండలాలు**

**షాద్ నగర్, ఆమన్ గల్ ప్రాంతాలకు వేరువేరుగా ఇద్దరు ఏసీపీలు**

**షాద్ నగర్ ఏసిపి పరిధిలో చౌదరి గూడెం, కొందుర్గు, కొత్తూరు, నందిగామ, షాద్ నగర్**

**ఆమన్ గల్ ఏసిపి పరిధిలో అమన్ గల్, కేశంపేట, మాడుగుల, తలకొండపల్లి**

**ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోకి షాద్ నగర్ నియోజకవర్గం**

**ప్రజలకు మెరుగైన సేవలు - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 30:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ కమిషనరేట్లను పునర్వ్యవస్థీకరణ చేస్తూ నిర?యం తీసుకోవడంతో నూతనంగా ఏర్పాటుచేసిన ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోకి షాద్ నగర్ చేరింది. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన గెజిట్ లో షాద్ నగర్, ఆమన్ గల్ లను కలిపి ఒక డిసిపి జోన్ గా ఏర్పాటు చేశారు. ఇందులో షాద్ నగర్ డిసిపి జోన్ హెడ్ క్వార్టర్ కార్యాలయంగా ఉండడం విశేషం. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఫ్యూచర్ సిటీ కోసం కొత్త కమిషనరేట్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర?యం తీసుకోవడంతో ఇప్పుడు షాద్ నగర్ కు డిసిపి అధికారి కొత్తగా నియామకము జరుగుతుంది. షాద్ నగర్ డిసిపి జోన్ పరిధిలో మొత్తం తొమ్మిది మండలాలు చేరాయి. ఇందులో షాద్ నగర్ ఏసిపి పరిధిలో చౌదరి గూడెం, కొందుర్గు, కొత్తూరు, నందిగామ, షాద్ నగర్ ప్రాంతాలు ఉండగా అమన్ గల్ ఏసిపి పరిధిలో అమన్ గల్, కేశంపేట, మాడుగుల, తలకొండపల్లి మండలాలు ఉన్నాయి. అయితే నియోజకవర్గంలోని కేశంపేట మండలం ఆమన్ గల్ ఏసిపి పరిధికి వెళు తుంది. మిగతా పోలీస్ స్టేషన్లను షాద్ నగర్ ఏసిపి పరిధిలోకి వస్తాయి. ప్రభుత్వం ఈ నూతన నిర?యం తీసుకోవడంతో గతంలో నందిగామ, కొత్తూరు మండలాలకు శంషాబాద్ ఏసిపి పరిధి నుండి విముక్తి లభించినట్టు అయింది. **ప్రజలకు మెరుగైన సేవలు – షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్** షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలకు శాంతిభద్రతలలో మరిన్ని మెరుగైన సేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఫ్యూచర్ సిటీతో ఈ ప్రాంతాన్ని అనుసంధానం చేయడం ఆసక్తికర పరిణామం అని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గతంలో నందిగామ కొత్తూరు ఈ నియోజకవర్గం నుండి వేరుగా శంషాబాద్ ఎసిపి పార్థికి వచ్చేవని ఇప్పుడు షాద్ నగర్ హెడ్ క్వార్టర్ గా డిసిపి అధికారి కార్యాలయం మనవద్దని ఏర్పాటు కావడం సంతోషించదగ్గ పరిణామం ఆయన పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు శాంతి పద్ధతుల పరిరక్షణ నేర నియంత్రణలో భాగంగా పోలీస్ వ్యవస్థను పునర్వ్యవస్థీకరణ చేసిన ప్రభుత్వం భవిష్యత్తులో ఫ్యూచర్ సిటీ నిర్మాణం కోసం ఇలాంటి నిర?యం తీసుకోవడం విశేషమని చెప్పారు. అదేవిధంగా డిసిపి జోన్ గా ఈ ప్రాంతాన్ని ఏర్పాటు చేసే క్రమంలో సీఎం రేవంత్ రెడ్డిని తాను కలిసినట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా ఎస్పి రంక్ అధికారి షాద్ నగర్ కేంద్రంగా ఉండడం శుభపరిణామం శాంతిభద్రతల విషయంలో మెరుగైన సేవలు అందుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కేశంపేట మండలం ఏసిపి పరిధి ఆమన్ గల్ ఏర్పాటు కావడంతో తిరిగి ఆ మండలాన్ని ఇక్కడ చర్చేందుకు ఉన్నతాధికారులతో మాట్లాడతానని ఎమ్మెల్యే ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

# యూరియా పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు

**జిల్లాలో యాసంగి అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయి**

**రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దు: కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో డిసెంబర్ 30:** యూరియా పంపిణీలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ హెచ్చరించారు. జిల్లాలో ప్రస్తుత యాసంగి (రబీ) సీజన్ లో పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎవరూ ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు, యూరియా ఎరువుల పంపిణీపై మంగళవారం సాయంత్రం ఒక్క ప్రకటనలో తెలిపారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సాఫీగా ఎరువుల పంపిణీ జరిగేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. అన్ని సహకార సంఘాలు, సహా ఇతర కేంద్రాలలో జిల్లాకు సరిపడా, యూరియా, ఎరువులు అందుబాటులో ఉంచామని, పంట సాగు చేస్తున్న ప్రతి రైతుకు అందేవిధంగా పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. ఎరువుల పంపిణీ కేంద్రాలలో ప్రతీ చోట కనీసం మూడు కౌంటర్లను నెలకొల్పి రైతులు వచ్చిన వెంటనే వారికి ఎరువులు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పంపిణీ కేంద్రాల వద్ద షామియానాలు, త్రాగునీరు, ఏర్పాటు చేస్తూ, ఉదయం 6.00 గంటల నుండే పంపిణీ ప్రారంభం అయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జిల్లాలో ఎక్కడ కూడా యూరియా, ఇతర ఎరువుల కొరత తలెత్తకుండా ముందస్తుగానే జిల్లా అవసరాలకు సరిపడా ఎరువుల నిల్వలు తెప్పిస్తున్నామని అన్నారు. కోరిన వెంటనే ప్రభుత్వం రైతుల అవసరాలకు అనుగుణంగా పూర్తి స్థాయిలో యూరియా నిల్వలను జిల్లాకు కేటాయిస్తోందన్నారు. యూరియా ఎరువుల పంపిణీ ప్రక్రియను ప్రతిరోజూ తానే స్వయంగా పర్యవేక్షించడం జరుగుతోందని, పంపిణీలో లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీగా వ్యవహరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. కాగా పారదర్శకంగా, సాఫీగా యూరియా ఎరువుల పంపిణీ కోసం రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం యూరియా బుకింగ్ యాప్ అందుబాటులోకి తెచ్చిందని, రైతు సోదరులు, డీలర్లు గూగుల్ ప్లే స్టోర్ నుండి ఈ యాప్ ను ఇన్ స్టాల్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. రైతులకు యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకునే విషయంలో ఇబ్బంది తలెత్తకుండా వ్యవసాయ, సహకార శాఖలతో పాటు ఇతర శాఖల సిబ్బందిని పంపిణీ కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచుతామని అన్నారు. అదేవిధంగా ప్రతి యూరియా విక్రయ కేంద్రంలో యూరియా బుకింగ్ యాప్‌కు సంబంధించిన క్యూ.ఆర్ కోడ్‌ను స్పష్టంగా ప్రదర్శిస్తారని తెలిపారు. తద్వారా రైతులు సులభంగా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని బుకింగ్ చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. పంట సాగు చేసే ప్రతి రైతుకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా వారి అవసరాలకు సరిపడా యూరియాను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఎవరైనా యూరియా సరఫరాలో సమస్యలు ఎదుర్కొంటే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. అయితే ఒకేసారి యూరియా కొనుగోలు చేయకుండా, శాస్త్రీయ పద్ధతిలో అవసరానికి సరిపడా మాత్రమే వినియోగించాలని కలెక్టర్ రైతులను కోరారు. ఎవరైనా ఎరువుల కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్రయించడం, దారి మళ్ళించడం వంటి అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, యూరియా పంపిణీలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపైనా చర్యలు తప్పవని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.

# రవీంద్రభారతిలో ముదిరాజ్ ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం



**ప్రతి నియోజకవర్గంలో ముదిరాజుల విజయాలు అభినందనీయం: రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి**



**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 30:** రవీంద్రభారతి వేదికగా మంగళవారం ముదిరాజ్ సర్పంచులు, డిప్యూటీ సర్పంచులు, వార్డు మెంబర్లకు ఘన సన్మాన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి నియోజకవర్గంలో అత్యధికంగా విజయం సాధించిన ముదిరాజ్ ప్రజాప్రతినిధులను రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ముదిరాజ్, కుల పెద్దలు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్,మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ముదిరాజ్, సోపరి శంకర్ ముదిరాజ్ కాసాని వీరేష్ ముదిరాజ్,లు సంయుక్తంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ తాలూకా ముదిరాజ్ సంఘం తరపున గెలుపొందిన సర్పంచులు, డిప్యూటీ సర్పంచులు, వార్డు మెంబర్లకు అభినందనలు తెలియజేశారు. తాలూకా అధ్యక్షులు మంగ వెంకటేష్ ముదిరాజ్, గౌరవాధ్యక్షులు అడ్వకేట్ మల్లేష్ ముదిరాజ్, యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ ముదిరాజ్, గౌరవ సలహాదారులు మేకల వెంకటేష్ ముదిరాజ్, కార్యవర్గ సభ్యులు పిట్టల అంజయ్య, గడ్డల యాదయ్య, వేణుగోపాల్ ముదిరాజ్ లు ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు.అలాగే షాద్‌నగర్ నియోజకవర్గంలో విజయం సాధించిన సర్పంచులు, డిప్యూటీ సర్పంచులు, వార్డు మెంబర్లు పెద్ద ఎత్తున హాజరై వేడుకను మరింత ఉత్సాహంగా మార్చారు. ఈ సందర్భంగా ప్రతి జిల్లాలో, ప్రతి నియోజకవర్గంలో ముదిరాజులు అధిక సంఖ్యలో గెలుపొందడం అభినందనీయమని వక్తలు కొనియాడారు.యువ నాయకుడు మేకల వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కూడా ముదిరాజులు తమ సత్తా చాటాలి. ఐక్యతతో ముందుకు సాగితే భవిష్యత్ తరాలకు మార్గనిర్దేశకంగా నిలిచే మంచి నాయకత్వాన్ని ప్రజలకు అందించగలుగుతామని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బోరా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అందే బాబయ్య ముదిరాజ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, వైస్ చైర్మన్ చంద్రశేఖర్ ముదిరాజ్, డీసీసీ మహబూబ్‌నగర్ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు బి. వెంకటేష్ ముదిరాజ్, ఆగం పాండు ముదిరాజ్ (బాచుపల్లి సర్పంచ్), కొత్తూరు మండల అధ్యక్షులు మాసుల రామకృష్ణ ముదిరాజ్, పద్మ కృష్ణయ్య ముదిరాజ్, గూడూరు ఆంజనేయులు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపద్బాంధవా.. అనాధ రక్షకా గోవిందా



**ముక్కోటి వేళ జానంపేట శ్రీవారి ఆలయానికి పోటెత్తిన భక్త కోటి**

**వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహణ**

**శ్రీవారిని దర్శించుకున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అనురాధ దంపతులు**

**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 30:** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం భక్తుల "గోవిందా.. గోవిందా" నామస్మరణతో మార్మోగింది. ముక్కోటి ఏకాదశి సందర్భంగా తెల్లవారుజాము నుంచే వేలాది మంది భక్తులు ఆలయానికి తరలివచ్చి శ్రీవారిని దర్శించుకున్నారు. తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తంలో జానంపేట శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వారాలు తెరుచుకోగా, ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. అంతకుముందు మూల విరాట్‌కు అర్చకులు ఏకాంతంగా కైంకర్యాలు నిర్వహించగా, అనంతరం ప్రత్యేక పూజలు,



అభిషేకాలు నిర్వహించి వైకుంఠ ద్వారాలను తెరిచారు. ఈ కార్యక్రమాలను మాజీ ఎమ్మెల్యే, ఆలయ భక్తుడు బక్కని నర్సింలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుంచే ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులకు శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనానికి అనుమతి కల్పించారు. ఉదయం 5 గంటల నుంచి సర్వదర్శనం భక్తులకు వైకుంఠ ద్వార దర్శనాన్ని అందించారు. వేలాది మంది భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. సతీ సమేతంగా శ్రీవారిని దర్శించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. ఈ సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, అనురాధ దంపతులు సతీ సమేతంగా జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వాదాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే దంపతులతో పాటు స్థానిక నేత తిరుపతిరెడ్డి, లింగారెడ్డిగూడెం



ఉపసర్పంచ్ అశోక్, కాంగ్రెస్ మహిళా నేత రమాదేవి దంపతులు తదితరులు ఆలయానికి చేరుకున్నారు. శ్రీవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించగా, ఎమ్మెల్యే దంపతుల కుటుంబ సభ్యుల పేర్లతో అర్చకులు అర్చనలు చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు ఆలయ నిర్వాహకులతో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అనురాధ దంపతులను మర్యాదపూర్వకంగా సన్మానించారు. అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తుల కోసం ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాదాల వితరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అనురాధ దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు భక్తులతో కలిసి అన్నప్రసాదం స్వీకరించి, సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ పరిసరాల్లో క్యూలైన్లు, తాగునీరు, వైద్య సదుపాయాలు, భద్రతా చర్యలను ఆలయ నిర్వాహకులు సమర్థవంతంగా అమలు చేశారు. మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు ఆధ్వర్యంలో తీసుకున్న ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# ఎంపీ పోరిక బలరాంనాయక్ చొరవతో జంజీరాల లక్ష్మినరసమ్మ

**తోట ప్రవీణ్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత**

**బాధిత కుటుంబాలకు భరోసా కల్పించిన కాంగ్రెస్ నాయకులు - సంక్షేమ పాలనకు నిదర్శనం**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 30:** నెల్లికుదురు మండల కేంద్రంలోని రాజుల కొత్త పెల్లి గ్రామానికి చెందిన ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మరోసారి తన సేవాభావాన్ని చాటుకుంది. ఈరోజు గౌరవ ఎంపీ పోరిక బలరాంనాయక్ గారి చొరవతో గ్రామానికి చెందిన జంజీరాల లక్ష్మినరసమ్మ మరియు తోట ప్రవీణ్లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అధికారికంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దేగల గణేష్, మాజీ ఎంపీటీసీ వెల్ది గోవర్ధన్, వార్డు సభ్యులు తూళ్ళ రాంమూర్తి, తూళ్ళ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు తూళ్ళ ప్రణయ్, దంతాల యాకయ్య తదితరులు పాల్గొని లబ్ధిదారులకు ధైర్యం, భరోసా అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు, బాధిత వర్గాల సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యతనిస్తూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తక్షణ సహాయాన్ని అందిస్తోందని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా ముందుకు తీసుకెళ్లడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సహాయానికి గాను లబ్ధిదారులు గౌరవ ఎంపీ పోరిక బలరాంనాయక్‌కు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఓరుగల్లు 'సమాజ శిల్పి' ఇటికాల మధుసూదనరావు

- మాజీ ఎంపీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు
- అభివృద్ధికి నిలువెత్తు రూపం..స్వాతంత్ర్య సమరంలో చిరస్మరణీయం
- ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వరరావు



దివంగత మాజీ పార్లమెంట్ సభ్యుడు ఇటికాల మధుసూదనరావు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు), డిసెంబర్30:** ఓరుగల్లు గర్వించదగ్గ గొప్ప ప్రజా నాయకుడు, మాజీ పార్లమెంట్ సభ్యుడు ఇటికాల మధుసూదనరావు కేవలం ఒక రాజకీయ నాయకుడే కాదు ఓరుగల్లు భవిష్యత్తును తీర్చిదిద్దిన గొప్ప దార్శనికుడని ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వరరావు కొనియాడారు. ఇటికాల మధుసూదనరావు వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం వరంగల్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పింగళి మాట్లాడుతూ.. మధుసూదన రావు ఆర్యసమాజ్ సిద్ధాంతాలతో శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారై, దేశ సేవనే తన జీవిత ధ్యేయంగా మలుచుకున్నారు అని ఆయన అన్నారు. నిజాం నిరంకుశ పాలనలో, రజాకార్ల అరాచకాలను ఎదురించడంలో ఆయన చూపిన ధైర్యం సాటిలేనిది అని పేర్కొనారు. స్వాతంత్ర్య సమరంలో చురుకైన పాత్ర పోషించడమే కాకుండా, స్థానిక యువతలో జాతీయ భావాన్ని నూరిపోసి వారిని ఉద్యమ వైపు నడిపించిన గొప్ప దేశభక్తుడు ఆయన అని గుర్తు చేసుకున్నారు. మధుసూదనరావు ఎంపీగా ఉన్న కాలంలో వరంగల్ జిల్లా రూపురేఖలు మార్చిన తీరును పింగళి వివరించారు. నేడు దేశవ్యాప్తంగా వన్నె తెస్తున్న ఆర్‌ఈసి(ప్రస్తుతం ఎన్ఐటి) ఏర్పాటులో ఆయన కృషి వెలకట్టలేనిది అని అన్నారు. కాకతీయ మెడికల్ కాలేజీ ప్రభుత్వ కళాశాలగా మారడానికి, పాలిటెక్నిక్ విద్య విస్తరణకు ఆయన అహర్నిశలు శ్రమించారు అని అన్నారు. ఉత్తర తెలంగాణకు వరప్రదాయిని అయిన పోచంపాడు ప్రాజెక్ట్ సాధనలో ఆయన చేసిన పోరాటం ఫలితంగానే నేడు లక్షలాది ఎకరాల భూమి సాగులోకి వచ్చిందని గుర్తు చేశారు. కాజీపేట, వరంగల్, డోర్నకల్ రైల్వే జంక్షన్ల ఆధునీకరణ ద్వారా ఈ ప్రాంత రవాణా వ్యవస్థ మెరుగుపడటంలో ఆయన కీలక పాత్ర పోషించారు అని ఆయన సేవలను కొనియాడారు. మధుసూదనరావు రాజకీయాల్లో విలువలతో కూడిన జీవనాన్ని గడిపారు అని అన్నారు. అభివృద్ధికి నిలువెత్తు రూపంగా నిలిచిన ఆయన, ఒక 'సమాజ శిల్పి'గా ఈ నేల మీద శాశ్వతంగా గుర్తుండిపోతారు అని పింగళి భావోద్వేగంగా పేర్కొన్నారు.



ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వరరావు

# వెలువర్తి యూత్ అసోసియేషన్ అధ్యక్షునిగా కూచిమల్ల సుధాకర్



**తొలి అక్షరం:వలిగొండ, డిసెంబర్, 30:** మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో వెలువర్తి యూత్ అసోసియేషన్ అధ్యక్షునిగా కూచిమల్ల సుధాకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలో కులాలకు, మతాలకు అతీతంగా గ్రామ యువత, పెద్దల ఆధ్వర్యంలో తెలంగాణ క్రీడా ప్రాంగణంలో వెల్వర్తి యూత్ అసోసియేషన్ అధ్యక్షునిగా కూచిమల్ల సుధాకర్ ను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సుధాకర్ మాట్లాడుతూ గ్రౌండ్ అభివృద్ధి, యువత కోసం గ్రంథాలయం, క్రీడాకారుల కోసం భవనం ఏర్పాటు చేసే విధంగా గ్రామ సర్పంచ్ వార్డు మెంబర్లను, పెద్దలను, యువతని అందరిని కలుపుకొని ముందుకు పోతానని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఉక్కుర్తి లక్ష్మణ్, గ్రామ సర్పంచ్ చెముడాల అనిత నర్సింగ్ యాదవ్, ఉప సర్పంచ్ బూడిద నాగరాజు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్కూరి రాములు, యూత్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిళ్ల యాదగిరి, మల్లం నరేష్, నాగిల్ల రాము, ఉపాధ్యక్షులు ఎండి పాషా, చెవ్వ పవన్, సూరబోయిన దయాకర్, ప్రధాన కార్యదర్శిలు బోదాసు రాజు, బుంగమట్ల కృష్ణ, కూచిమల్ల నాగేష్, కార్యదర్శి బద్దుల ప్రశాంత్, కోశాధికారి మల్లం సాయి, శ్రీ వెంకటేశ్వర దేవాలయ కమిటీ అధ్యక్షులు గంజి అశోక్, కాసుల పెద్దులు కడవెరి యాదగిరి, గ్రామ పెద్దలు, యూత్ అసోసియేషన్ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు..

# నూతన పాలకవర్గానికి అభినందనలు

- **కాచికల్ అభివృద్ధికి కృషి చేయాలి**
- **కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఇడపాక రమేష్**


**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),డిసెంబర్30:** కాచికల్ గ్రామ పంచాయతీ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్ ఇట్టే లీలా దేవేందర్ రెడ్డీ, ఉపసర్పంచ్ తాతరబోయిన కుమారస్వామి, వార్డు సభ్యులు ఇడపాక ముత్తయ్య, గట్టు ఉపేందర్ లను కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఇడపాక రమేష్ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నూతన పాలకవర్గం సమన్వయంతో పనిచేస్తూ కాచికల్ గ్రామాన్ని మౌలిక వసతుల అభివృద్ధితో పాటు, పరిశుభ్రత,తాగునీరు, వీధిదీపాలు,డ్రైనేజీ, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రాబోయే ఐదేళ్లలో కాచికల్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నూతన పాలకవర్గం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,



కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.


# ముక్కోటి ఏకాదశి వేళ మధనతుర్తి శ్రీరామాలయంలో ప్రత్యేక పూజలు

**- ఎదళ్ల యాదవ రెడ్డి పాల్గొనడం విశేషం**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 30:** ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా నెల్లికుదురు మండలం మధనతుర్తి గ్రామంలోని శ్రీరాములవారి ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ బ్లాక్ అధ్యక్షుడు ఎదళ్ల యాదవ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వల్లబోజు వెంకటేశ్వర్లు, జగన్ బాబు, పాయవుల బిక్షం, సాయిమల్లు తదితరులు పాల్గొనగా, గ్రామస్తుల హాజరుతో ఆలయం భక్తి వాతావరణంతో నిండిపోయింది.

## నిర్మాతగా రీఎంట్రీ ఇస్తున్న బండ్ల గణేష్..
# కొత్త బ్యానర్ 'బీజీ బ్లాక్ బస్టర్స్'




టాలీవుడ్ ప్రముఖ నిర్మాత బండ్ల గణేష్ మళ్లీ చలనచిత్ర నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టారు. కొంతకాలంగా సినిమాలకు, రాజకీయాలకు దూరంగా ఉన్న ఆయన.. తాజాగా తన సెకండ్ ఇన్నింగ్స్‌ను గ్రాండ్‌గా ప్రారంభించారు. ఇందులో భాగంగా 'బీజీ బ్లాక్ బస్టర్స్' పేరుతో నూతన నిర్మాణ సంస్థను స్థాపించి, దానికి సంబంధించిన లోగోను అధికారికంగా విడుదల చేశారు. ఇకపై ఈ బ్యానర్ ద్వారా వరుసగా భారీ చిత్రాలను నిర్మించనున్నట్లు బండ్ల గణేష్ స్పష్టం చేశారు.

గతంలో కమెడియన్‌గా కెరీర్ మొదలుపెట్టిన బండ్ల గణేష్.. పరమేశ్వర ఆర్ట్ ప్రొడక్షన్స్ స్థాపించి నిర్మాతగా మారారు. రవితేజతో 'అంజనేయులు', పవన్ కల్యాణ్‌తో 'తీన్ మార్' వంటి చిత్రాలు చేసినప్పటికీ.. పవన్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన 'గబ్బర్ సింగ్' సినిమా ఆయన స్థాయిని మార్చేసింది. ఆ తర్వాత ఎన్టీఆర్‌తో 'బాద్‌షా', అల్లు అర్జున్‌తో 'ఇద్దరమ్మాయిలతో', రామ్ చరణ్‌తో 'గోవిందుడు అందరివాడేలే' వంటి భారీ బడ్జెట్ చిత్రాలను నిర్మించి అగ్ర నిర్మాతగా గుర్తింపు తెచ్చుకున్నారు.ఆ తర్వాత రాజకీయాల్లోకి వెళ్లిన బండ్ల గణేష్, అక్కడ కొన్నాళ్లు బిజీగా గడిపారు. అయితే, ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉంటూ, పూర్తిగా సినిమాలపైనే దృష్టి సారించినట్లు తెలుస్తోంది. మళ్లీ ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేయాలనే కసితో ఆయన కొత్త బ్యానర్‌ను స్థాపించారు. అయితే, ఈ సంస్థలో నిర్మించబోయే తొలి చిత్రానికి సంబంధించిన హీరో, దర్శకుడు ఎవరనే వివరాలను మాత్రం ఇంకా వెల్లడించలేదు. బండ్ల గణేష్ రీఎంట్రీతో టాలీవుడ్‌లో మరోసారి ఆసక్తి నెలకొంది. ఆయన గత చిత్రాల స్థాయిలో ఇప్పుడు కూడా బ్లాక్ బస్టర్ విజయాలు సాధిస్తారో లేదో వేచి చూడాలి.

# రష్మిక-విజయ్ దేవరకొండ
# పెళ్లి డేట్ ఫిక్స్..?

టాలీవుడ్ మోస్ట్ ఇంట్రెస్టింగ్ జంట విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న పెళ్లి గురించి సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు వార్తలు వస్తూనే ఉంటాయి. అయితే, తాజా సమాచారం ప్రకారం ఈ జంట పెళ్లికి ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. 2026 ఫిబ్రవరి 26న ఉదయ్‌పూర్‌లోని ఓ ప్యాలెస్‌లో వీరి వివాహం జరగనుందని ఎన్డీటీవీ తన కథనంలో పేర్కొంది.

విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ఈ జంటకు 2025 అక్టోబర్ 3నే హైదరాబాద్‌లో నిశ్చితార్థం జరిగింది. అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలోనే ఈ వేడుకను నిర్వహించారు. ఉదయ్‌పూర్‌లో జరగబోయే పెళ్లి కూడా పూర్తిగా ప్రైవేట్ వ్యవహారంగా ఉండనుందని, ఆ తర్వాత హైదరాబాద్‌లో సినీ ప్రముఖుల కోసం భారీ రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నారని సమాచారం. అయితే, విజయ్ కానీ, రష్మిక కానీ ఈ విషయాన్ని ఇంకా అధికారికంగా ప్రకటించలేదు.ఇటీవల 'ది హాలీవుడ్ రిపోర్టర్'తో మాట్లాడిన రష్మిక.. తన పెళ్లి వార్తలపై స్పందిస్తూ, "నేను ఈ వార్తలను ఖండించను, అలాగని నిజమని చెప్పను. దీని గురించి మాట్లాడాల్సిన సమయం వచ్చినప్పుడు కచ్చితంగా మాట్లాడతాం" అని పరోక్షంగా సమాధానమిచ్చారు. 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' సినిమాల్లో కలిసి నటించిన ఈ జంట మధ్య మంచి అనుబంధం ఉంది. గత ఆగస్టులో న్యూయార్క్‌లో జరిగిన ఇండియా డే పరేడ్‌లో వీరిద్దరూ గ్రాండ్ మార్షల్స్‌గా పాల్గొన్నప్పుడు కూడా వీరి కెమిస్ట్రీ అందరినీ ఆకట్టుకుంది.ఇక, సినిమాల విషయానికి వస్తే.. విజయ్ దేవరకొండ చివరగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో వచ్చిన 'కింగ్‌డమ్'లో కనిపించగా, త్వరలో 'రౌడీ జనార్దన'తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. రష్మిక మందన్న ఇటీవల ఆయుష్మాన్ ఖురానాతో 'తమ్మ', తెలుగులో 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రాల్లో నటించారు. ప్రస్తుతం ఆమె చేతిలో 'కాక్‌టెయిల్ 2', 'మైసా' వంటి ప్రాజెక్టులు ఉన్నాయి. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో విజయ్, రష్మిక మరోసారి జతకట్టే అవకాశం ఉన్నట్లు కూడా వార్తలు వినిపిస్తున్నాయి.






# మృణాల్ కామెంట్స్.. తెలుగు ఆడియన్స్ హ్యాపీ..!

టాలీవుడ్ లో ఛాన్స్ లు అందుకుని ఇక్కడ క్రేజ్ తో నేషనల్ వైడ్ గా పాపులారిటీ తెచ్చుకున్న భామలంతా కూడా తెలుగు సినిమాల వల్ల తమకు జరిగిన మేలు మర్చిపోతుంటారు. తనలో టాలెంట్ ఉంది కాబట్టే వాళ్లు ఛాన్స్ ఇచ్చారంటూ కొందరు కాస్త అతి చేసిన సందర్భాలు ఉన్నాయి. కానీ టాలీవుడ్ వల్ల తన కెరీర్ టర్న్ తీసుకుందని చెబుతూ తెలుగు పరిశ్రమ మీద తన ప్రేమను చూపించింది మృణాల్ ఠాకూర్. హిందీలో సీరియల్స్ చేసి ఆ తర్వాత సినిమాల్లో అవకాశాలు అందుకుంది మృణాల్ ఠాకూర్. తెలుగులో సీతారామం సినిమాతో.. ఐతే తెలుగులో సీతారామం సినిమాతో సూపర్ హిట్ అందుకున్న ఈ అమ్మడికి ఇక్కడ మంచి పాపులారిటీ వచ్చింది. బాలీవుడ్ లో తనతో లవ్ స్టోరీస్ తీయలేదు తనని కేవలం గ్లామర్ గానే చూపించారని అప్పట్లో ఒక ఇంటర్వ్యూలో చెప్పిన మృణాల్ ఠాకూర్ మరోసారి తెలుగు పరిశ్రమ మీద తన అభిమానాన్ని చెప్పింది. తెలుగు సినిమాల వల్లే తనకు గుర్తింపు వచ్చిందని వాటి వల్లే తన కెరీర్ మారిపోయిందని అంటుంది. బాలీవుడ్ మేకర్స్ ఏమైనా అనుకుంటారన్న డౌట్ లు ఏమి లేకుండా టాలీవుడ్ మీద మృణాల్ చూపిస్తున్న ఈ ప్రేమకు తెలుగు ఆడియన్స్ కూడా ఫిదా అవుతున్నారు ఎంతోమంది ముంబై భామలు తెలుగులో స్టార్ క్రేజ్ వచ్చినా కూడా తెలుగు సినిమాలను, టాలీవుడ్ ని చిన్నచూపు చూసిన సందర్భాలు ఉన్నాయి. వాళ్ల కెరీర్ లో హిట్ సినిమాలు తెలుగులో ఉన్నా కూడా వాటిని వదిలేసి మిగతా భాషల్లో యావరేజ్ సినిమాల గురించి డిస్కషన్స్ పెట్టే వాళ్లు ఉన్నారు. కానీ వాళ్లందరికీ షాక్ ఇస్తూ మృణాల్ తెలుగు పరిశ్రమ మీద చేస్తున్న కామెంట్స్ తెలుగు ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తున్నాయి. డెకాయిట్ మృణాల్ ఠాకూర్ ఖాతాలో సూపర్ హిట్ పడేలా.. తెలుగులో సీతారామం, హాయ్ నాన్న తో హిట్ అందుకున్న మృణాల్ నెక్స్ట్ వచ్చిన ఫ్యామిలీ స్టార్ తో నిరాశపరచింది. ప్రస్తుతం అడివి శేష్ డెకాయిట్ తో మార్చిలో రాబోతుంది అమ్మడు. ఈమధ్యనే రిలీజైన డెకాయిట్ టీజర్ చూస్తే కచ్చితంగా మృణాల్ ఠాకూర్ ఖాతాలో సూపర్ హిట్ పడేలా ఉంది. డెకాయిట్ తర్వాత కూడా రీసెంట్ గానే రెండు స్టోరీస్ దాదాపు ఒకే అయినట్టు తెలుస్తుంది.

# సినీ నటుడు మోహన్ లాల్ కు మాతృవియోగం



మలయాళ లెజెండరీ నటుడు మోహన్ లాల్ కుటుంబంలో విషాదం నెలకొంది. ఆయన తల్లి శాంతకుమారి (90) కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో కొంతకాలంగా బాధపడుతున్న ఆమె, కొచ్చిలోని ఎలమక్కర ప్రాంతంలో ఉన్న మోహన్‌లాల్ నివాసంలో ఈరోజు తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శాంతకుమారి అంత్యక్రియలను రేపు నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు.శాంతకుమారి భర్త దివంగత విశ్వనాథన్ నాయర్ ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేశారు. కుటుంబాన్ని ఎంతో సాదాసీదాగా, విలువలతో పెంచిన తల్లిగా శాంతకుమారికి ప్రత్యేక గుర్తింపు ఉంది. వెలుగులోకి రాకుండా, హడావుడికి దూరంగా జీవించిన ఆమె, తన మంచితనంతో, సరళమైన వ్యక్తిత్వంతో అందరి అభిమానాన్ని చూరగొన్నారని కుటుంబానికి దగ్గరగా ఉన్నవారు చెబుతున్నారు.మోహన్ లాల్ సినీ జీవితంలో శాంతకుమారి పాత్ర ఎంతో కీలకమైనది. ఆయన ఎన్నో సందర్భాల్లో తన విజయాలకు తల్లే ప్రధాన కారణమని, తన జీవితానికి ఆమెనే బలమైన పునాదిగా పేర్కొన్నారు. సినిమాల విషయంలో ఆమె ఎప్పుడూ తన కుమారుడికి అండగా నిలిచేవారని, ఆయన నటించిన చిత్రాలను ఎంతో ఆసక్తిగా వీక్షించేవారని తెలిసింది. తల్లి పట్ల మోహన్ లాల్‌కు ఉన్న మమకారం గురించి ఇండస్ట్రీలో అందరికీ తెలుసు.ఇటీవల ఢిల్లీలో ప్రతిష్ఠాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు అందుకున్న సందర్భంగా, ముందుగా తన తల్లి ఆశీర్వాదాలు తీసుకున్న మోహన్ లాల్ దృశ్యం అందరినీ భావోద్వేగానికి గురిచేసింది. శాంతకుమారి మృతి వార్త తెలిసిన వెంటనే సినీ, రాజకీయ ప్రముఖులు, అభిమానులు పెద్ద ఎత్తున సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## 'ఏంటి బాసు సంగతి.. ఇరగదీద్దాం సంక్రాంతి'..
# మెగా విక్టరీ మాస్ సాంగ్ విడుదల..




మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేశ్ ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తే ఆ క్రేజ్ ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అలాంటి అరుదైన కలయికతో తెరకెక్కిన చిత్రం 'మన శంకర వరప్రసాద్ గారు'. చిరంజీవి హీరోగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాపై ఇప్పటికే అంచనాలు భారీగా ఉన్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి విడుదలైన స్పెషల్ సాంగ్ 'మెగా విక్టరీ మాస్' అభిమానుల్లో పండగ వాతావరణాన్ని తీసుకొచ్చింది.ఈ పాట లిరికల్ వీడియోలో చిరంజీవి, వెంకటేశ్ లు స్టైలిష్ పబ్ సెట్టింగ్‌లో గ్రాండ్ ఎంట్రీ ఇస్తూ మాస్ స్టెప్స్‌తో అదరగొట్టారు. ఇద్దరూ కలిసి డాన్స్ చేస్తూ స్క్రీన్‌ను షేక్ చేయడం ఫ్యాన్స్‌కు అసలైన విజువల్ ట్రీట్‌గా మారింది. తొలిసారి ఈ మెగా%-%విక్టరీ కాంబినేషన్ ఇలా ఎనర్జిటిక్‌గా కనిపించడంతో సోషల్ మీడియాలో వీడియో ట్రెండింగ్‌లోకి వెళ్లిపోయింది. చిరంజీవి మాస్ ఆరా, వెంకటేశ్ స్టైల్ రెండూ కలిసి పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సినిమాకు భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తుండగా, 'మెగా విక్టరీ మాస్' పాటకు కాసర్ల శ్యామ్ రాసిన లిరిక్స్ మరింత హుషారును జోడించాయి. 'ఏంటి బాసూ సంగతీ.. అదిరిపోద్దీ సంక్రాంతీ.., ఏంటి వెంకీ సంగతీ.. ఇరగతీద్దాం సంక్రాంతీ..' అంటూ సాగే పదాలు పండగ మూడ్‌ను పూర్తిగా క్యాప్చర్ చేశాయి. సంగీతం, లిరిక్స్, డ్యాన్స్ అన్నీ కలిసి ఈ పాటను ఫుల్ మాస్ ఫీస్ట్‌గా మార్చాయి.అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'మన శంకర వరప్రసాద్ గారు' ఒక పూర్తి స్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. ఈ చిత్రంలో చిరంజీవి హీరోగా నటిస్తుండగా, నయనతార హీరోయిన్‌గా కనిపించనున్నారు. విక్టరీ వెంకటేశ్ ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించబోతుండటం మరో హైలైట్. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై రూపొందుతున్న ఈ చిత్రం 2026 జనవరి 12న సంక్రాంతి కానుకగా థియేటర్లలో విడుదల కానుంది.

# రాష్ట్రస్థాయి పురుషుల, మహిళల కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలలో ప్రతిభ కనబరిచిన వర్ధన్నపేట గిరిజన హాస్టల్ విద్యార్థిని మానస



**తొలి అక్షరం/వర్ధన్నపేట, డిసెంబర్ 30 :** రాష్ట్రస్థాయి పురుషుల, మహిళల కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలలో ప్రతిభ కనబరిచిన వర్ధన్నపేట గిరిజన హాస్టల్ విద్యార్థిని మానస, 72వ రాష్ట్రస్థాయి పురుషుల, మహిళల కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలలో కరీంనగర్ నందు అంబేద్కర్ స్టేడియంలో 34 జట్లు 33 జిల్లాల నుండి పాల్గొనగా అందులో వర్ధన్నపేట గిరిజన హాస్టల్ విద్యార్థిని మానస అత్యంత ప్రతిభ కనబరిచి వరంగల్ జట్టు మహిళలు మూడవ ప్లేసులో విజయకేతనం ఎగరవేయడం జరిగింది. అడిషనల్ జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసి వరంగల్ క్రీడాకారులు అభినందనలు తెలుపుటకు అనుమతి కోరడం జరిగినది. మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు అడిషనల్ కలెక్టర్ కలెక్టర్ ని కలుచుటకు అనుమతి ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో హెచ్ఎం రాందాస్ , హెచ్ డబ్ల్యు ఓ, ఎస్ కే యాకూబ్ ,పి టి శ్రీనివాస్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సుజాత మేడం, మాణిక్యం, బాలాజీ,కిరణ్ కుమార్ , సమ్మయ్య, భాస్కర్ రావు, నాగరాజు, గోపీచంద్, రవీందర్, ఏఎన్ఎం అనసూయ మేడం మానసను అభినందించడం జరిగింది.

